# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

శనివారం, 9 నవంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## టెన్త్ పరీక్ష ఫీజు చెల్లింపునకు 18 వరకు గడువు




**హైదరాబాద్, నవంబరు 8:** పదో తరగతి వార్షిక పరీక్ష రుసుం తేదీలను అధికారులు శుక్రవారం విడుదల చేశారు. ఎలాంటి ఆలస్యం రాకుండా ఈ నెల 18వ తేదీ వరకు విద్యార్థులు రుసుం చెల్లించడానికి గడువును నిర్ణయించారు. ఆ తర్వాత రూ. 50 ఆలస్య రుసుంతో డిసెంబరు 2వ తేదీ వరకు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబరు 12 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబరు 21వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు. ప్రతీ సబ్జెక్టుకు రూ. 125 చొప్పున రుసుం చెల్లించాలి. ఒకేషనల్ అభ్యర్థులైతే... అదనంగా మరో రూ. 60లను చెల్లించాల్సి ఉంటుంది.

# బుల్డోజర్లు ఎక్కించైనా..

# మూసీ ప్రక్షాళన

- మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకుంటే కుక్కచావే!
- బుల్డోజర్లు ఎక్కించైనా మూసీ ప్రక్షాళన చేపడతాం
- మూసీ కాలుష్యం అణుబాంబు కంటే ప్రమాదం
- ప్రక్షాళన చేయకపోతే నా జన్మ దండగ
- నకిలీ బీజేపీ నేతలవి అవాకులు.. చవాకులు
- మోదీ చేస్తే మెచ్చుకుంటారు.. మేం చేస్తే తప్పా?
- బిడ్డ జైలుకెళ్తే దుఃఖించావు.. మా బిడ్డల బాధలు
- పట్టవా కేసీఆర్?.. ఈ పాదయాత్ర ట్రైలరే

### అసలు సినిమా ముందుంది: సీఎం రేవంత్‌రెడ్డి
### యాదాద్రి భువనగిరి జిల్లా సంగెంలో మూసీ బాట



**యాదాద్రి/చౌటుప్పల్, నవంబరు 8:** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ పునరుజ్జీవ యాత్రను సీఎం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. "రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మీలాగా కాళేశ్వరం నిర్మించి రూ.లక్ష కోట్లు దోచుకోలేదు. డబ్బులు సంపాదించాలనుకుంటే కేసీఆర్ తెచ్చిన ధరణితో కోకాపేటలో 500 ఎకరాల్లో తప్పిదాలు చేస్తే.. రూ.50 వేల కోట్లు వస్తాయి. రంగారెడ్డి, హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ జిల్లాల ప్రజల ప్రయోజనాల కోసం మూసీ ప్రక్షాళనకు పూనుకున్నాం. బీఆర్ఎసకు దోచుకోవడం తప్ప మేలు చేయడం తెలియదు. అందుకే మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారు" అని సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. మూసీ ప్రక్షాళనకు అండగా ఉంటానని చెప్పిన కమ్యూనిస్టు సోదరులకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఒకనాడు మంచినీటిని అందించిన మూసీనది ప్రస్తుతం మురికికూపంగా మారి విషాన్ని చిమ్ముతోందని సీఎం రేవంత్ అన్నారు. పాలకులు పగబట్టారా? దేవుడు శాపం పెట్టాడా? అన్న పరిస్థితితో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో కులవృత్తులు చేసుకునే పరిస్థితి లేదని, ఇక్కడ పండిన పంటలు తినేలా లేవని, ఇక్కడ పశువుల పాలు తాగాలన్నా ఆలోచించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు.. ప్రస్తుతం భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి - మిగతా 2వ పేజీలో



# కేటీఆర్.. యాక్టింగ్ సీఎం

- ఆయనదీ, రేవంత్‌దీ ఇచ్చిపుచ్చుకునే దోస్తీ
- అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు
- మీడియాతో బండి సంజయ్ చిట్‌చాట్

**హైదరాబాద్/శంషాబాద్, నవంబరు 8:** రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయితే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యాక్టింగ్ సీఎం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రేవంత్, కేటీఆర్ ఒక్కటేనని.. వారిద్దరి మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణి సాగుతోందని చెప్పారు. అది బెడిసికొట్టినప్పుడే కేటీఆర్ అరెస్టు జరుగుతుంది తప్ప.. ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్ కేసులు ఎన్ని వెలుగు చూసినా ఏమీ కాదని తేల్చిచెప్పారు. ఇటీవల జన్వాడ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో దొరికిన వారిని పోలీసులు వదలిపెట్టడం రాజీ రాజకీయం - 2వ పేజీలో

# భూమి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో కేసీఆర్


కేసీఆర్ కట్టిన యాదాద్రిలోనే
సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ నేతల అరెస్టును ఖండిస్తున్నాం: హరీశ్‌రావు

**సిద్దిపేట టౌన్/హైదరాబాద్, నవంబరు 8:** ఈ భూమి ఉన్నంతకాలం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉంటారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే - 2వ పేజీలో

# స్కిల్ వర్సిటీలో భవనానికి భూమిపూజ

### మెయిల్ ప్రతినిధులు, వీసీ ఆధ్వర్యంలో కార్యక్రమం




**కందుకూరు, నవంబరు 8:** రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండం మీర్కాన్‌పేటలో మంజూరు చేసిన స్కిల్ యూనివర్సిటీలో భవన నిర్మాణాలకు అడుగు పడింది. మీర్కాన్‌పేటలోని 112 సర్వే నంబరులో 57 ఎకరాల్లో యూనివర్సిటీ నిర్మాణానికి ఆగస్టు 1న సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్లతో యూనివర్సిటీలో భవనాలను నిర్మించడానికి మెయిల్(ఎంఈఐఎల్) సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు శుక్రవారం మెయిల్ డైరెక్టర్ రవి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ ఆధ్వర్యంలో నెట్ జీరో వ్యాలీలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మెయిల్ ప్రతినిధులు మాట్లాడారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాటికి తొలి దశ భవన నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎయిర్ కండిషనర్లు లేకుండా ఓపెన్ ఎయిర్ వ్యవస్థ, చక్కటి వెంటిలేషన్‌తో భవనాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. అకడమిక్, అడ్మిషన్ బ్లాక్స్.. లైబ్రరీ, ఆడిటోరియం, అత్యాధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ సుబ్బారావు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్‌డే రేవంత్‌రెడ్డీ.. హైదరాబాద్‌లోనే ఉన్నా!

- ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడొచ్చినా స్వాగతం
- పాలన తెలియని నీకు పగ్గాలు అప్పగిస్తే..
- ప్రజల బతుకుల్లో మన్నుపోసినవ్: కేటీఆర్
- మీ ఏజెన్సీలు ఎప్పుడొచ్చినా స్వాగతం.. మూసీ బాధితులు ఇక్కడుంటే నల్గొండకు ఎందుకెళ్లావ్?
- పాలన తెలియని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్లో మన్నుపోసినవ్: కేటీఆర్




**హైదరాబాద్, నవంబరు 8:** 'ముందుగా మీకు హ్యాపీబర్త్‌డే.. నేను హైదరాబాద్‌లోనే ఉన్నా.. రేవంత్‌రెడ్డీ.. మీ ఏసీబీలాంటి ప్రభుత్వ ఏజెన్సీలను ఎప్పుడు పంపినా స్వాగతం. మీరు పంపేవాళ్లకు చాయ్.. ఉస్మానియా బిస్కెట్‌తోపాటు, వారు కట్ చేస్తామంటే మీ బర్త్‌డే కేక్‌ను - మిగతా 2వ పేజీలో

# ఉద్యోగుల సమస్యలపై.. క్యాబినెట్ సబ్‌కమిటీ

- చైర్మన్‌గా భట్టి.. సభ్యులుగా శ్రీధర్‌బాబు, పొన్నం

**హైదరాబాద్, నవంబరు 8:** ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్.. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావును నియమించింది. సాధారణ పరిపాలనా శాఖ(జీఏడీ) ముఖ్యకార్యదర్శి ఈ క్యాబినెట్ సబ్ కమిటీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ - మిగతా 2వ పేజీలో

# భూమి ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 237 మంది లబ్ధిదారులకు రూ.54.57 లక్షల విలువైన చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. నేడు కేసీఆర్ కట్టిన యాదాద్రిలోనే పుట్టినరోజు చేసుకున్నారన్నారు. చివరికి మూసీ సుందరీకరణలో భాగంగా మంచినీళ్లను కూడా కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి తరలిస్తామని చెప్పారని తెలిపారు. అసలు కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా, తెలంగాణ రాకపోతే నువ్వు ముఖ్యమంత్రివి అయ్యేవాడివా అని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీని, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు. కాంగ్రెసను నమ్మి ఓటేసినందుకు మోసం చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. హాస్టళ్లలో పిల్లలకు కనీసం కడుపునిండా అన్నం పెట్టలేని పరిస్థితికి తెలంగాణ ప్రభుత్వం దిగజారిందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడేది లేదన్నారు. మరోవైపు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సీఎం పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# మెడికల్ పీజీ సీట్ల బ్లాకింగ్ స్కాంలో ఈడీ దూకుడు

**మల్లారెడ్డి కాలేజీ ఏవో సురేందర్‌రెడ్డి వాంగ్మూలం నమోదు**

**తాజాగా ఈడీ ముందుకు 'చల్మెడ ఇన్‌స్టిట్యూట్' ప్రతినిధి**

**ఆరోపణలు ఎదుర్కొంటున్న 12 కాలేజీలతో**

**పాటు మరికొన్ని కళాశాలలకూ సమన్లు!**





**హైదరాబాద్:** మెడికల్ పీజీ సీట్ల కేటాయింపులో గతంలో జరిగిన అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీట్ల కేటాయింపులో కుంభకోణానికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కాలేజీల సిబ్బందిని విచారణకు పిలుస్తున్నారు. గురువారం మల్లారెడ్డి మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు, చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు విచారణకు హాజరైనట్టు అధికారవర్గాల సమాచారం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుంచి 2023లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన లక్ష్మీనర్సింహారావును మెడికల్ సీట్ల బ్లాక్ దందాపై వివిధ కోణాల్లో ప్రశ్నించినట్టు తెలిసింది.

**ఏమిటీ కుంభకోణం?:** కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కి అనుబంధంగా ఉన్న 12 మెడికల్ కాలేజీల్లో పలు సీట్లను బ్లాక్ చేసి, అధిక ఫీజులకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై ఈడీ అధికారులు గతేడాది (2023) జూన్‌లో సోదాలు జరిపారు. నీట్ పీజీ మెరిట్ ఆధారంగా కన్వీనర్ కోటా లేదా ఫ్రీ సీట్ల కింద దాదాపు 45 సీట్లను ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థుల పేర్లతో బ్లాక్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యార్థులు ఎవరూ వర్సిటీలో అడ్మిషన్ కోసం ఎన్నడూ దరఖాస్తు చేసుకోలేదని విశ్వవిద్యాలయ అధికారులు గుర్తించారు. దీనిపై వర్సిటీ రిజిస్ట్రార్ ప్రవీణ్‌కుమార్ 2022 ఏప్రిల్‌లో వరంగల్‌లోని మట్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. సీట్లను బ్లాక్ చేసి పెద్దమొత్తంలో ఆర్థిక లావాదేవీలకు పాల్పడినట్టు ఉన్న ఆరోపణలపై మనీలాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. కేసు దర్యాప్తులో భాగంగా 2023 జూన్ 22న బొమ్మకల్‌లోని చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, కరీంనగర్ జిల్లా నగునూర్‌లోని ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లిలోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీ, సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీ, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని భాస్కర్ మెడికల్ కాలేజీ, మేడ్చల్‌లోని మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మహబూబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ, సూరారంలోని మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పటాన్‌చెరులోని మహేశ్వర మెడికల్ కాలేజీ, చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కాలేజీ, డెక్కన్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రాంగణాల్లో ఈడీ సోదాలు జరిపింది. అందులో భాగంగా దర్యాప్తు కొనసాగిస్తున్న అధికారులు.. 12 కాలేజీలతో పాటు మరికొన్ని కాలేజీల యాజమాన్యాలకు కూడా సమన్లు జారీ చేసినట్టు తెలిసింది. అన్ని కాలేజీల ప్రతినిధుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంటున్నారు. మొత్తం కాలేజీల నుంచి వివరాలు సేకరించిన తర్వాత కేసులో మరికొన్ని కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలున్నాయనే చర్చ జరుగుతోంది.

# 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి

**'అనర్హత'అంశంపై హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాదనలు**

**తదుపరి విచారణ 11కు వాయిదా**



**హైదరాబాద్:** శాసనసభ్యుల పార్టీ ఫిరాయింపుల అంశంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై అప్పీళ్లకు విచారణార్హత లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ముందు వాదించారు. 'పదవ షెడ్యూల్‌ను ఉల్లంఘించిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలనే రాజ్యాంగ లక్ష్యానికి కట్టుబడి ఉండాలంటే, ఫిర్యాదు చేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో స్పీకర్ ముందు దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల జీవితకాలం ఐదేళ్లు మాత్రమే. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో తీర్పు వెలువరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇక్కడ 8 నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు..'అని చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), తెల్లం వెంకట్రావు (కొత్తగూడెం) దానం నాగేందర్ (ఖైరతాబాద్)లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్లు దాఖలు వేశారు. అలాగే దానంను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ ఫిర్యా దు చేసేందుకు ప్రయత్నించినా స్పీకర్ సమ యం ఇవ్వడం లేదంటూ బీజేపీ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ షెడ్యూల్‌ను నాలుగు వారాల్లోగా ఖరారు చేయాలని సెప్టెంబర్ 9న సింగిల్ జడ్జి తీర్పునిచ్చారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని అసెంబ్లీ కార్యదర్శి గత నెల హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీళ్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్ రావు ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు విన్పించారు.

# ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు!

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. "3నెలలపాటు మీ కుమార్తె జైలుకు పోతేనే దుఃఖం వచ్చింది. మూసీ పరివాహక ప్రాంత బిడ్డల జీవితాలు పోతుంటే మీకు పట్టదా? మా బిడ్డలు కాళ్లు, నడుము వంకర్లతో పుడితే వాళ్లను ఇంట్లోనే ఉంచి తల్లులు పనికి వెళు తున్నారు. ఆ బిడ్డల బాధ పట్టదా? నల్లగొండ జిల్లా ప్రజలు మీకు ఓట్లు వేయలేదని మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నావా కేసీఆర్? నల్లగొండ పౌరుషాల గడ్డ. మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారు" అని రేవంత్ అన్నారు.

జన్మ ధన్యమైంది..

"ఇది జన్మదినం కాదు.. ఇక్కడికి రావడంతో నా జన్మ ధన్యమైంది. సంగెం శివయ్యను దర్శించుకుని సంకల్పం తీసుకున్నాను. మూసీ ప్రక్షాళన చేసి తీరతాం. నేటి పాదయాత్ర ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా 2025 జనవరిలో ఉంది. వాడపల్లి నుంచి హైదరాబాద్ చార్మినార్ వరకు లక్షలాది మందితో కదం తొక్కుతాం. బిల్లా, రంగా (కేటీఆర్, హరీశ్‌రావు)లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నాతోపాటు పాదయాత్ర చేపట్టాలి.. ఈ ప్రాంతానికి రావాలి. ఇక్కడి ప్రజలు మిమ్మల్ని రానిస్తారో, నడుముకు తాడుకట్టి మూసీలో ముంచేస్తారో చూద్దాం" అంటూ సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూ.2 కోట్లతో భీమలింగం శివన్న దర్శనానికి ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కోటి మంది ప్రజలకు ఇబ్బందిగా మారిన మూసీ ప్రక్షాళనకు పార్టీలు రాజకీయాలకతీతంగా ముందుకురావాలని పిలుపునిచ్చారు. మూసీ ప్రక్షాళన చేపడితే బుల్డోజర్లకు అడ్డంగా పడుకొని ఆపుతామని కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎవరు అడ్డొచ్చినా బుల్డోజర్లతో తొక్కుకుంటూ మూసీ ప్రక్షాళనను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. తనను జైలులో పెడితే యోగా చేసి స్లిమ్‌గా తయారై బయటికి వస్తానంటూ కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

### సీఎం యాత్ర సాగిందిలా..

సీఎం రేవంత్‌రెడ్డి.. మూసీ పునరుజ్జీవ పాదయాత్రను యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం బ్రిడ్జి వద్ద చేపట్టారు. సాయంత్రం 3.30 గంటలకు సంగెం వద్దకు చేరుకున్న సీఎం.. తొలుత మూసీనది ఒడ్డున ఉన్న భీమలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. శివలింగాన్ని గుండెలకు హత్తుకున్నారు. అక్కడే ప్రజాప్రతినిధులు, అధికారులతో భీమలింగం అభివృద్ధికి సంబంధించి చర్చించారు. అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్ బృందానికి చెందిన బోటు ఎక్కి మూసీలో కొద్దిదూరం ప్రయాణించి నదిలోని నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడారు. మూసీ కాలుష్యం కారణంగా కులవృత్తులవారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో చర్చించారు. కాగా, ఈ ప్రాంతంలో పండిన పంటలను కొనుగోలు చేయడంలేదని రైతులు సీఎంతో చెప్పారు. మూసీ ప్రక్షాళనతోనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. 4.09 నిమిషాలకు సీఎం రేవంత్‌రెడ్డి భీమలింగం కత్వ నుంచి మూసీ పునరుజ్జీవ యాత్ర చేపట్టారు. యాత్ర రెండున్నర కిలోమీటర్లు కొనసాగి 4.43 గంటలకు ముగిసింది. యాత్ర ముగిసిన ప్రదేశంలోనే ప్రధాన రహదారిపై ముఖ్యమంత్రి ప్రత్యేక రథం ఎక్కి మాట్లాడారు.

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల అరెస్టు

**నల్లగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని బీఆర్ఎస్ నేతలు ప్రకటించడంతో శుక్రవారం నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఆ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని ఆయన నివాసంలో హౌస్ అరెస్టు చేశారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద అరెస్టుచేసి మునుగోడు పోలీసస్టేషన్‌కు తరలించారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గృహనిర్బంధం చేశారు.

# హ్యాపీ బర్త్‌డే రేవంత్‌రెడ్డీ.. హైదరాబాద్‌లోనే ఉన్నా!కేశవాపురం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కూడా నేనే ఇప్పిస్తా' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు. 'అరెస్టు భయంతో నేను మలేషియాకు వెళ్తున్నానని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. నేను ఎక్కడికీ వెళ్లలేదు. ఇక్కడే ఉన్నాను. మూసీ బాధితులు హైదరాబాద్‌లో ఉంటే నల్లగొండకు ఎందుకు వెళ్లావ్.. కూల్చిన ఇండ్లెక్కడ? కాలిన కడుపులెక్కడ? నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ? నీ కుట్రలకు అంబర్‌పేట్, అత్తాపూర్, గోల్నాక, దిల్‌సుఖ్‌నగర్ అతలాకుతలం అవుతుంటే.. అయ్యా సంబరాల రాంబాబు నువ్ చేస్తున్న పాదయాత్ర ఎక్కడ? మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో మీ ఆంతర్యం ఏమిటి? మోకాలికి దెబ్బతగిలితే బోడిగుండుకు కుట్లు వేసినట్టు గుంపుమేస్త్రీ పాలన ఉంది. నల్లగొండలో కాదు ఇటు వైపురా. బాధితులు ఉన్నచోట నీ పాదాలమీద యాత్ర చెయ్యి. పాలన తెలియని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్లో మన్నుపోసినవ్. నాయకత్వమంటే కూల్చడం కాదు. నిర్మించడం. దారి తప్పడంకాదు దారి చూపడమని తెలుసుకో..' అని కేటీఆర్ సీఎం రేవంత్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. సీఎం మూసీ పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాపాలన అంటూనే.. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారి తమ పార్టీ నేతలను ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే తమ నేతల హక్కులను కాలరాస్తున్నారని, అయినా.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. ఆ పార్టీ నేతల అవినీతిపై నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. నిర్బంధంలోకి తీసుకున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, భూపాల్‌రెడ్డి, ఇతర నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కేటీఆర్.. యాక్టింగ్ సీఎం

(మొదటి పేజీ తరువాయి)

కాదా..? అని ప్రశ్నించారు. కూతురి పెళ్లికి కూడా అందుబాటులో లేకుండా చేసిన కేసీఆర్, కేటీఆర్‌లను అవినీతి కేసుల్లో అరెస్టు చేయకుండా రేవంత్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని నిలదీశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సంజయ్, రేవంత్ ఒక్కటే అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యపై స్పందించారు. రేవంత్‌ను, కాంగ్రెసను ఎక్కువ విమర్శించేది తానేనని సంజయ్ తెలిపారు. కేటీఆర్, రేవంత్ ఒక్కటే అన్నదానికి వంద ఉదాహరణలు చెబుతానని.. తాను రేవంత్ ఒక్కటే అన్నదానికి కేటీఆర్ ఒక్క ఉదాహరణయినా చెప్పాలని డిమాండ్‌చేశారు. అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్లడం ఎంత నిజమో.. రాజ్‌భవన్ కేంద్రంగా బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కావడం అంతే నిజమని సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీని ఉద్దేశించి అంత సంస్కారహీనంగా మాట్లాడతారా? అని కేటీఆర్‌పై మండిపడ్డారు. కేటీఆర్‌తో పోలిస్తే హరీశ్ పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయత ఉందన్నారు. గవర్నర్‌కు కూడా ప్రొటోకాల్ ఇవ్వని మూర? ప్రభుత్వం బీఆర్ఎసదని విమర్శించారు. రాజ్‌భవన్‌ను కూడా రాజకీయం చేస్తారా? అని మండిపడ్డా రు. శంషాబాద్ మునిసిపాలిటీ పరిధి ఎయిర్‌పోర్టు నిర్వాసితు ల కాలనీలోని హనుమాన్ ఆలయంలో నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసి మూడు రోజులైనా పోలీసులు చర్యలు తీసుకోలే దని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని సంజయ్ ధ్వజమెత్తారు.

### రాహుల్ బీసీలకు క్షమాపణ చెప్పాలి: లక్ష్మణ్

కాంగ్రెస్ చారిత్రక తప్పిదాల వల్ల దేశ వ్యాప్తంగా బీసీలు అన్యాయానికి గురయ్యారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. ఇందిర హయాంలో అసలు బీసీ కమిషనే ఏర్పాటు చేయలేదని, మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ వ్యతిరేకించారని పేర్కొన్నారు. రాహుల్ ముందు బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను ప్రలోభపెట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణనను తెరమీదకు తెచ్చిందని విమర్శించారు.

# ఉద్యోగుల సమస్యలపై.. క్యాబినెట్ సబ్‌కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూచనలు చేయాల్సిందిగా కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జేఏసీ.. పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కరువు భత్యా(డీఏ)ల విడుదల, రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) సిఫారసుల మేరకు వేతనాల పెంపు, సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దు తదితర పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లు వచ్చాయి. ఈ సమస్యల పరిష్కారానికి త్వరలోనే క్యాబినెట్ సబ్ కమిటీని వేస్తామంటూ అక్టోబరు 26న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం ప్రకటించింది. ఆ మేరకు క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, సిఫారసులు చేయాల్సిందిగా ఆదేశించింది.

# భూముల బదలాయింపుల కేసులో.. అమోయ్‌కు బిగుస్తున్న ఉచ్చు

**దర్యాప్తులో సహకారం కోసం డీజీపీతో ఈడీ అధికారుల భేటీ**

**ఆరోపణలు ఎదుర్కొంటున్న**

**ప్రజాప్రతినిధులు, అధికారులకు**

**సమన్లు జారీ చేసేందుకు సిద్ధం..**

**తమకు సహకరించాలని విజ్ఞప్తి**

**వారిపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా**

**కేసులు పెట్టనున్న పోలీసులు**



**హైదరాబాద్, నవంబరు 8:** భూ బదలాయింపుల కేసులో రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్, ఇతరులకు ఈడీ ఉచ్చు బిగుస్తోంది. మహేశ్వరం భూముల కేసుకు సంబంధించి నమోదైన కేసులో ఈడీ విచారణ జరుపుతున్న క్రమంలో.. పలు కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుత, మాజీ ఐఏఎసలతోపాటు ఇతర అధికారులు, అప్పటి నాయకుల ప్రమేయంపైనా ఈడీకి 12 ఫిర్యాదులు అందాయి. దీంతో ఈడీ 'ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్(పీఎంఎల్ఏ)' కింద విచారణకు సిద్ధమైంది. ఈ మేరకు కేసుల నమోదు, దర్యాప్తు, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవడంలో తమకు సహకరించాలని కోరుతూ ఈడీ అధికారులు శుక్రవారం డీజీపీ జితేందర్‌తో భేటీ అయ్యారు. తమ విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలు, తాము సేకరించిన ఆధారాలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. భూదాన్ భూముల వ్యవహారంలో స్థానిక పోలీసులకు లేఖలు రాసినా ఏ వివరాలూ ఇవ్వలేదని డీజీపీ దృష్టికి తీసుకొచ్చారు. శంకర్ హిల్స్ సొసైటీ, బాలసాయిబాబా ట్రస్ట్ భూములు, రాయదుర్గంలోని కొన్ని భూముల వ్యవహారంలో విచారణ జరిపించాలని ఈడీ అధికారాలు డీజీపీని కోరినట్లు తెలిసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈడీ అ?ధికారులు డీజీపీతో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. అత్యంత విలువైన భూ బదలాయింపులకు సంబంధించి.. త్వరలోనే కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలున్నట్లు కూడా కనిపిస్తోంది. ముఖ్యంగా.. అమోయ్‌కుమార్‌తో పాటు మహేశ్వరం మాజీ తహసీల్దార్ జ్యోతి, మాజీ ఆర్డీవో వెంకటాచారి ఇచ్చిన వాంగ్మూలాలు, 12 ఫిర్యాదుల్లో బాధితులు అందించిన డాక్యుమెంట్ల ఆధారంగా ఈడీ సంబంధిత అధికారులను విచారిస్తోంది. ఆ వివరాల ఆధారంగా.. పలువురు ప్రజాప్రతినిధులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారులకు సమన్లు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఈడీ అధికారులు డీజీపీ జితేందర్‌ను కలిసినట్లు సమాచారం.

### ముఖ్యమంత్రిని కలిసిన డీజీపీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డీజీపీ జితేందర్ శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పర్యటన ముగిసిన తర్వాత హైదరాబాద్ వచ్చిన రేవంత్‌తో భేటీ అయిన డీజీపీ.. ఆయన పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై వారు చర్చించినట్టు సమాచారం.

# అన్ని దందాలా!?

**అమోయ్ బృందంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు**

**ధరణిని అడ్డుపెట్టుకొని భూ కుంభకోణాలు**

**విచారణ జరిగితే మరిన్ని విషయాలు వెలుగులోకి!**

గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ పనిచేసిన కాలంలో భూ కుంభకోణాలు భారీగా జరిగినట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రస్తుతం మహేశ్వరం మండలం నాగారంలోని 42 ఎకరాల భూదాన భూముల అన్యాక్రాంతంపై నమోదైన కేసులో ఈడీ విచారణ జరుపుతుండగా.. మరికొన్ని భూముల అక్రమాలపై కూడా ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వీటిలో కొన్ని వివరాలు..

- జూ మియాపూర్ సర్వే నంబరు 100/అ లోని 8 ఎకరాల భూమిని పట్టాభూమిగా మార్చినట్లు ఆరోపణలున్నాయి.
- ఖాజాగూడలోని సర్వే నంబరు 27/2లోని అత్యంత విలువైన 27 ఎకరాల భూమిని ప్రైవేటు బిల్డర్లకు అనుకూలంగా మార్చడం వెనుక కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు ఈడీకి ఫిర్యాదు అందింది. ఈ కేసులో లోతైన విచారణ జరిగితే మరికొందరి పాత్ర బయటకు వచ్చే అవకాశం ఉందంటున్నారు.
- అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఫిగ్లీపూర్‌లోని సర్వే నంబరు 17లోని సీలింగ్ భూములు అన్యాక్రాంతమైనట్లు ఫిర్యాదు అందింది.
- వట్టినాగులపల్లిలోని శంకరహిల్స్ ప్లాట్స్ పర్చేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కూడా ఇటీవల ఈడీకి ఫిర్యాదు చేసింది. వట్టినాగులపల్లిలో 1983లో 460 ఎకరాల్లో శంకరహిల్స్ పేరుతో 3333 ప్లాట్లు వేసి అప్పట్లో కొందరు విక్రయించారు. దీనిపై అనేక కోర్టు వివాదాలున్నాయి. వీటికితోడు ఈ భూములను 111 జీవో కింద తీసుకురావడంతో క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. గత రెండేళ్ల కిందట సుప్రీంకోర్టు వట్టినాగులపల్లిలోని కొన్ని భూములను 111 జీవో నుంచి తొలగించాలని ఆదేశించింది. ఇందులో శంకరహిల్స్ భూములూ ఉన్నాయి. 111 జీవో నుంచి ఈ ప్రాంతాన్ని తొలగించడంతో భూము ల ధరలు అమాంతం పది రెట్లకు పైగా పెరిగాయి.

# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్చెరు పెద్దాసుపత్రి

**సేవల్లో దేశంలోనే ఏడవ స్థానంలో నిలవడం ప్రశంసనీయం**

**త్వరలో 1.5 కోట్ల రూపాయలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరేందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణం తో పాటు చుట్టుపక్కల శానిటేషన్ సరిగా చేయడం లేదని సంబంధిత కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంవో, వైద్యులు, సలహా సంఘం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. ఇటీవల కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించడం పట్ల ఆసుపత్రి వైద్యులను సిబ్బందిని అభినందించారు. త్వరలోనే అవార్డు రావడంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరిని సన్మానించబోతున్నట్లు తెలిపారు.

ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, అన్ని రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఆక్సిజన్ ప్లాంట్, జనరేటర్,. మురుగునీటి సమస్య, పెయింటింగ్, నీటి సంపు మోటార్లు, లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎందుకు స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల సహకారంతో పైన పేర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.


వీటితోపాటు అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు.. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, కమిటీ సభ్యులు గాయత్రి పాండు, కంకర సీనయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి ప్రవాస భారతీయుల సేవలు ప్రశంసనీయం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రవాస భారతీయులు సంపూర్ణ సహకారం అందించడం ప్రశంసనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన ప్రవాస భారతీయులు ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అన్నదమ్ములు గత 30 సంవత్సరాలుగా అమెరికాలో నివసిస్తూ, తాము చదువుకున్న పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాసరచన ఉపన్యాస పోటీల విజేతల బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధికి ఆనంద్ గౌడ్, వెంకటేష్ గౌడ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో వృత్తి నైపుణ్య శిక్షకురాలు, ప్రత్యేక ఉపాధ్యాయురాలు, స్కావెంజర్ల కు సంబంధించిన జీతభత్యాలు అందించడంతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన, ప్రభాస్ భారతీయులు వెంకటేష్ గౌడ్, ఆనంద్ గౌడ్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: నవంబర్ 8 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో కలిసి పూల గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని రాబోయే కాలంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చరిత్రలో నిలిచిపోయే నాయకుడు రేవంత్ రెడ్డి: చిలుక మధు**




ఎల్బీనగర్, వాయిస్ టుడే: సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులు వ్యాపారులు కేక్ కట్ చేశారు. అదేవిధంగా స్థానికులకు పండ్ల పంపిణీ చేశారు.మార్కెట్ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సి.హెచ్ భాస్కరాచారి, డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్త, ఇబ్రహీం మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## పటాన్ చెరువు పట్టణంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించిన పట్లోళ్ల ఆదిత్య రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ పట్లోళ్ల ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రజలకు మరియు ప్రసవించిన తల్లులకు పండ్లను పంపిణీ చేశారు, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో అధికారంలోకి తీసుకువచ్చి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలబెడుతున్నట్టు మరియు దేశంలో ఎక్కడ లేనివిధంగా ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ, దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం, అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలనే సంకల్పంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే చేపట్టడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం వారికే చెల్లిందని, ఇదే విధమైన ప్రజాపాలనను ఇకముందు కొనసాగే విధంగా ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల ఆదిత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజ్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మహిళ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అలంకార ప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**కొనుగోలు ప్రారంభించకుంటే రైతు ఉద్యమమే**

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కిషన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం నవంబర్ 8 (వాయిస్ టుడే) వరి కోతలు మొదలై 20 రోజులు దాటిన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రైతుల కుప్పలు పోసుకొని కల్లాల దగ్గర పడికాపులు కాస్తున్న పట్టించుకోకపోవడం ఏంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. రెండు రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ప్రారంభించిన, నేటికీ ఒక్క గింజ కూడా కొనలేదని ఆయన దుయ్య బట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులను కేటాయించకపోవడంతో, కొనుగోలు కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయని ఆయన అన్నారు. రైస్ మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీల లింకు పెట్టడంతో వారు ముందుకు రాకపోవడంతో ధాన్యం కొనుగోలుపై అడుగులు ముందుకు పడడం లేదని ఆయన విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా గ్రామాలకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని రైతులు అడుగడుగున గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ పంట కాలానికి రైతు భరోసా డబ్బులు ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పంటలను కూడా కొనలేక రైతులను ముంచిందని అన్నారు. దళారులకు, ప్రైవేటు వ్యాపారులకు మేలు చేయడానికి, 500 బోనస్ ఎగ్గొట్టడానికి కొనుగోళ్లు చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. సోమవారంలోగా ధాన్యం కొనుగోలు ప్రారంభించకుంటే కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణా రెడ్డి, ఏర్పుల చంద్రయ్య, బుగ్గ రాములు, చీరాల రమేష్, మొద్దు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సెంచరీ మ్యాట్రెసెస్ ఆధ్వర్యంలో నూతన స్లీప్ స్పెషలిస్ట్ స్టోర్ ప్రారంభం

**నూతన స్టోర్ ను ప్రారంభించిన GHMC మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మితో సెంచరీ ఫైబర్ ప్లేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ**

బంజారా హిల్స్ : 8 నవంబర్ 2024: సెంచరీ మ్యాట్రెసెస్.., భారతదేశంలోని ప్రముఖ స్లీప్ స్పెషలిస్ట్, 35 సంవత్సరాలకు పైగా విస్తరించిన వారసత్వం. హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, Rd No. 12లో తన నూతన సెంచరీ మ్యాట్రెసెస్ స్లీప్ స్పెషలిస్ట్ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. ఈ స్టోర్ ను GHMC మేయర్ శ్రీమతి. గద్వాల్ విజయలక్ష్మితో పాటు సెంచరీ ఫైబర్ ప్లేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ తదితర అతిథులు ప్రారంభించారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని..

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు శ్రీగూడెం మహిపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హాజరైన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## తెలంగాణ పునర్నిర్మాణంలో మీ సంకల్పం గొప్పది

**ప్రజల మద్దతుతో మూసీ పునరుజ్జీవం అవుతుంది..**

**ప్రజల సంక్షేమం అభివృద్ధికి పర్యాయపదం ప్రజాపాలన..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: 10 ఏళ్లు అప్పటి పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం గొప్పదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చమిచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ తెలంగాణ సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అభివృద్ధికి పర్యాద పదంగా పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ఆ ప్రజల మద్దతుతోనే మూసి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి ముందడుగు వేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ యావత్ ప్రజానీకం ఆశీస్సులతో మూసి పునరుద్ధరణ పక్క సక్సెస్ అవుతుందనే నమ్మకాన్ని నీలం మధు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి తెలంగాణ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.



## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో భూపతి రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో అదనపు జిల్లా కోర్టు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: నవంబర్ 8 (వాయిస్ టుడే) అదనపు 15వ జిల్లా న్యాయస్థానాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆరాదే ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలో నూతనంగా 15వ అదనపు జిల్లా న్యాయస్థానాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే డిజిటల్ ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు శ్యామ్ కోశి, వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయసేన్ రెడ్డి హైకోర్టు నుంచి ప్రత్యక్ష ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇబ్రహీంపట్నం కోర్టు ప్రాంగణంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యక్షంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే మాట్లాడుతూ.. ప్రజలకు చేరువలో న్యాయసాహం అందించాలని సత్వర న్యాయం కల్పించాలనే సదుద్దేశంతో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలనుసారం అదనపు న్యాయస్థానాలను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు మీయొక్క కోర్ట్ సమస్యలను త్వరగా పరిష్కరించుకునే విధంగా చూసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తామని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం అదనపు జిల్లా కోర్ట్ తో పాటు షాద్నగర్ లో కూడా అదనపు జిల్లా కోర్టును ప్రారంభించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా కోర్టులో



ఇబ్రహీంపట్నంకు సంబంధించి మొత్తం 1860 పెండెన్సీ కేసులు ఉన్నాయని, ఆ మొత్తం కేసులు ఇబ్రహీంపట్నం కోర్టుకు తరలి వస్తాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శశిధర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం అదనంపు జిల్లా న్యాయమూర్తి జయ ప్రసాద్, ఇబ్రహీంపట్నం సీనియర్ న్యాయమూర్తి శంకర్ శ్రీదేవి, అదనపు సీనియర్ న్యాయమూర్తి రీటా లాల్ చందు, ప్రధాన జూనియర్ న్యాయమూర్తి యశ్వంత్ సింగ్, అదనపు జూనియర్ న్యాయమూర్తి హిమబిందు, అసోసియేషన్ అధ్యక్షులు అంజన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జేపీ మహేందర్, సీనియర్ న్యాయమూర్తులు సత్య వీర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, మహమ్మద్ గులాం హైదర్, జి చంద్రశేఖర్ రెడ్డి మరియు ఇతర సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా ఓయూలో కార్మికులకు దుప్పట్ల పంపిణీ

సికింద్రాబాద్, నవంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ అధ్యక్షుడు, ఓయూ రీసెర్చ్ స్కాలర్ వలిగొండ నరసింహ, కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు సయ్యద్ రజాక్ ఆధ్వర్యంలో కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ..ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నుండి రేవంత్ రెడ్డి అనేక చారిత్రక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారని రైతులకు రుణమాఫీ, 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సదుపాయం, 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం వంటి వాటిని అమలు చేయాలన్నారు. విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పుల కోసం మొన్నటికి మొన్న గురుకుల విద్యార్థుల మెస్ ఛార్జీలు 40% పెంచడం, విద్యా వ్యవస్థలో సమూల మార్పుల కోసం రూ, 1100 కోట్లతో అమ్మ ఆదర్శ్ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ ఖైరతాబాద్ డిస్టిక్ అధ్యక్షుడు సయ్యద్ రజాక్, ఓయూ విద్యార్థి నాయకులు శంకర్ యాదవ్, అభిలాష్, వేముల సురేష్, ప్రవీణ్, అనిల్, నందు, వెంకట్ ముదిరాజ్ , సల్మాన్, సలీం, షోయబ్, జావేద్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పేర్ల బాలు, కొమ్మనబోయిన సైదులు యాదవ్, రెడ్డి శీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారు

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**

**క్యాంపు కార్యాలయంలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు**

సికింద్రాబాద్, నంబర్స్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉన్నారని గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోత శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మొదటి జన్మదిన వేడుకలకు తార్నాక డిప్యూటీ మేయర్ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. టి టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి బర్త్డే సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికలలో పేర్కొన్నట్టే ఆరు పతకాల అమలు తో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. మూసి నది ప్రక్షాళన తో నగర ప్రజలతోపాటు రైతులకు కూడా మేలు జరుగుతుందని, మూసి పరిరక్షణ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆమె అన్నారు. ఎల్లకాలం ప్రజలతో ఉంటూ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ్ లాల్, ప్రవీణ్ లాల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామల రమని, నరసింహ, ఖుదుస్, జల్ల బాబు ఇతర సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

సికింద్రాబాద్, నవంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా డివిజన్ ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ నాయకులు కార్యకర్తలతో కలిసి లాలాపేట్ ప్రధాన రోడ్డులో ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్సులో వెళుతున్న మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సీఎం బర్త్ డే వేడుకల్లో నాయకులు జీడీ అమర్ నాథ్ గౌడ్, జలంధర్ రెడ్డి, అభిషేక్, బ్రహ్మాజీ ,అనిల్, షఫీ వహీద్ ఖాన్, కిషోర్ ,శైలేందర్, అబ్దుల్, చక్రధర ,గంట రాజు సాగర్ శిల్పాచారి, బబ్లులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు

జూబ్లీహిల్స్ నవంబర్ 8 (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్ పి జె ఆర్ ఉమ్మడి బస్తిల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ను పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు వేముల యాదయ్య. మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. . . ఎస్పిఆర్ హిల్స్ లో ఉన్న 24 బస్తీల అభివృద్ధి పనులు రోడ్లు డ్రైనేజీ మంచినీటి పనులు అధికారులతో పరీక్షించినందుకు పనులను పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చినందుకు రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ను ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజేఆర్ ఉమ్మడి బస్తీల సంక్షేమ సంఘం .చైర్మన్ ఎం సీతారాంరెడ్డి...వైస్ చైర్మన్ ఎం గౌలుసుల ఎల్లయ్య...ఏం బాలయ్య కోశాధికారి....ఆర్గనైజర్ సెక్రటరీ యాదయ్య ....ఎం శేఖర్...మల్లేష్ యాదయ్య ఇతరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ సీనియర్ నేత చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



కూకట్‌పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వేలో భాగంగా పాపిరెడ్డి నగర్లో ఇంటింటికీ స్టికరింగ్‌తో పాటు కుటుంబ సభ్యులకు సర్వే విధానాన్ని వివరిస్తున్న ఆరీపిలు రాణి మరియు స్వర్ణలతలతో కలిసి కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే నిర్వహించుటకు మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే నిర్వహిస్తారు, కావున అందరూ సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చెర్ల రామకృష్ణారెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, వీరాస్వామి, భేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విష్ణు, ప్రతాప్ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.





## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జూబ్లీహిల్స్ 8 నవంబర్( వాయిస్ టుడే) బోరబండ డివిజన్లోని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు .. ఏర్పాటుచేసిన రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు బోరబండ కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తానా ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కట్ చేసిన కేకును అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా హబీబా సుల్తాన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల అందుతాయి అన్నారు మరియు తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాల లో అనాధ ఆశ్రమంలో విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..అదేవిధంగా మెహదీపట్నం దర్గాలో ప్రార్థనలు నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా తీర్చిదిద్దాలని మొక్కుకున్నారు..ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు




# ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే) తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్ లోని గాంధీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మూసాపేట్ డివిజన్ ఓబీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో, బాలాజీ నగర్ డివిజన్ లోని విజయ దుర్గ టిఫిన్ సెంటర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ముస్కిపేటలో యూత్ కాంగ్రెస్ నాయకులు కలికోట శంకర్, బేగంపేట డివిజన్ లోని శ్యామ్ లాల్ బిల్డింగ్స్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలకి ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి, పండ్లు, పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని, ఆయన పరిపాలనతో హైదరాబాద్ అభివృద్ధి ప్రగతి పథంలో వెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభివద్ధే ధ్యేయంగా నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం తపిస్తున్న అపర భగీరదుడని,



ప్రజాపాలనతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న ఘనత రేవంత్ అన్నదని, మారుమూల పల్లెలో మొదలైన ఆయన పయనం తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి పీఠం వరకు అసాధ్యాలను సుసాధ్యం చేసుకుంటూ వచ్చిన పయనం మాకు ఆదర్శం కావాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంతో ఇంటింటా వెలుగు నింపడానికి నిర్విరామ కృషి చేస్తున్న ప్రజా నాయకుడని, పదేళ్ల రాచరికపు పాలనలో బందీ అయిన తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, ఒంటి చేతితో అధికారం సాధించిన తెలంగాణ గొప్ప ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ జమీర్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, తూము సంతోష్ పటేల్, ఎన్ఎస్ యూఐ సునీల్ యాదవ్, చున్ను పాషా, ఐఎన్టియూసి అధ్యక్షులు నర్సింహా యాదవ్, కరీమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు భారతమ్మ, మారుతీ, స్వరూప గౌడ్, జహంగీర్, కలికోట శంకర్, కలికోట బాలరాజు, పవన్, జిబిన్, విట్టల్ రెడ్డి, సుంకన్న, మస్తాన్ రెడ్డి, కనకయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు వేణు, రాకేష్, జహంగీర్, యాదగిరి, జాన్, దయానంద్, మోహన్, బబ్బులు, చంద్రకళ, జ్యోతి, లడ్డు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, NSUI అద్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జమ్మికుంట నవంబర్ 8 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోనీ కాకాతీయ బిల్డింగ్ వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, NSUI నాయకులు ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రగతి కోసం ఇచ్చిన మాట ప్రకారం అరు గ్యారెంటీ లు అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ZPTC నుండి రాష్ట్ర PCC అద్యక్షులుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజకీయంగా ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చారని అన్నారు. అప్పటి అధికార పార్టీ కుట్రలకు జైలు జీవితం కూడా గడిపారని ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణ మాఫీ, రెండు వందల యునిట్లు ఉచిత కరెంటు ఇచ్చారని అన్ని వర్గాల ప్రజనీకానికి న్యాయం జరిగేలా పేదలకు సామాజిక న్యాయాన్ని అందించాలని చిత్తశుద్ధితో దేశానికి స్వాతంత్రం రాకపూర్వం 1932లో కులగణన జరగగా రాహుల్ గాంధీ, నాయకత్వంలో వారి ఆలోచన విధానాలను సిద్ధాంతాలను ఆచరిస్తూ నేడు దానిని నిర్వహించి అన్ని వర్గాలకు ముఖ్యంగా కులగణన బీసీల తలరాతను మార్చే నిర్ణయం తీసుకున్నారన్నారు.

నేడు కులగణన నిర్వహణతో దేశానికె దిక్సూచిగా తెలంగాణనీ మార్చారన్నారు. రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల బంగారు భవితకై నిరుద్యోగులకు గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఏర్పాటు నుండి ప్రకటించని జాబ్ క్యాలెండర్ ప్రకటించి గ్రూప్ 1 నిర్వహించారని 11,000 డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేసి ఇతరరేతర అన్ని రంగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తూ పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు, విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటూ డైట్ & కాస్మెటిక్ ఛార్జీలు పెంచి రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతూ కార్మిక, కర్షక, అన్ని వర్గాల ప్రజలు బాగుపడేల అభివృద్ధితో తెలంగాణను ప్రగతిపథంలో నడుపుతూ హైడ్రా, మూసి ప్రక్షాళనతో రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు నడుస్తూ నేడు వారి జన్మదినం అయినప్పటికీ గత ప్రభుత్వంలో ఫామ్ హౌస్ లకి పరిమితమైన నాయకత్వం నేడు ప్రజా ప్రభుత్వములో మూసి ప్రక్షాళనకై కదం తొక్కుతూ మూసి ప్రక్షాళ చేసి అక్కడి కాలుష్యాన్ని నియంత్రించి ప్రజలకి సాగు, తాగునీరు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకెళ్తూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా నిరంతరం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఇలాంటి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, NSUI నాయకులు ఇమ్రాన్, BC సెల్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్, పూరెళ్ళ రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, గొట్టే ప్రభుదాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి, మొలుగూరి సమ్మయ్య, పనికెల శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్, గుల్లి సమ్మయ్య, లోనికి అంజి, అకినపెల్లి మహేందర్, డాన్ రమేష్, కటుకోజ్వల శ్రీనివాస్, పల్నాటి అభిలాష్, విజిగిరి శ్యాంసుందర్, జక్కేశివ, సాయిచరణ్, వెంకటస్వామి, వంశీ, దినేష్, విక్రమ్, శ్రీనివాస్, మరియు ముఖ్యమంత్రి రేవంతరెడ్డి, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, NSUI కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలు చేస్తే ఉపేక్షించేది లేదు

### – మున్సిపల్ కమిషనర్ అయాజ్



జమ్మికుంట నవంబర్ 8 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించమని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో అక్రమంగా తాత్కాలిక షెడ్ నిర్మించి రోడ్డు స్థలాన్ని అక్రమించుకున్నారని, దానిపై మున్సిపల్ అధికారులు పలుమార్లు చెప్పిన స్థానిక ప్రజా ప్రతినిధి మున్సిపల్ ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని వినాయక నిమజ్జనానికి, దుర్గ దేవి నవరాత్రి ఉత్సవాలకు షెడ్ లను ఏర్పాటు చేసుకున్నారని, నవరాత్రి ఉత్సవాలకు తాత్కాలిక షెడ్ వేసుకోవడం సబబే, కానీ రొడ్డును ఆక్రమించి షెడ్ కట్టుకోవడం సరైనది కాదని కమిషనర్ అయాజ్ అన్నారు. ఫిర్యాదులు వచ్చినాయని, షెడ్ లు పాడవుకుండ పలుమార్లు అవకాశం ఇచ్చామని, తొందర్లోనే షెడ్ ను తొలగిస్తామని ఆయన అన్నారు. నిరాధార ఆరోపణలు చేయకుండా ఆధారాలతో అవినీతి నిరోధక శాఖకు సమాచారం ఇవ్వవచ్చునని, లేదా తన దృష్టికి తీసుకోవచ్చిన చర్య తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీ. పీ.ఓ శ్రీధర్, టీ పీ ఎస్ ప్రదీప్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు..



## కళా బృందం కళా ప్రదర్శన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 8: రాజన్న సిరిసిల్లా జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు.చెట్లు మానవజాతి మనుగడకు మూలం కావున ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాలి.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,బట్ట సంచులను వాడాలని, మన ఇంటి చుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని, అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి, ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, అనుముల శిరీష మరియు గ్రామ కార్యదర్శి స్వప్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### అక్షర కుబేరుడే కుబేరస్వామి ఎంఈఓ కృష్ణహరి

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 08: ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు కొడిమ్యాల కుబేర స్వామి పదవి విరమణ సందర్భంగా ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అభినందన సభ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అభినందన సభకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మండల అభివృద్ధి అదికారి సత్తయ్య, మండల విద్యాధికారి కృష్ణ హరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోహర్ చారి ఏఎంసీ చైర్మన్ సబేరా బేగం ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి మాజీ ఎంపీపీ పిల్లి రేణుక సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ గిరిదర్ రెడ్డి బండారి బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలగందుల నర్సింలు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర కుబేరుడే కుబేరస్వామి అని కొనియాడారు. అంకిత భావంతో ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో పనిచేసి పలువురికి ఆదర్శ ఉత్తమ ఉపాధ్యాయుడు అయ్యాడని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుబేర స్వామి తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత చదువులు చదివించి విమర్శలకు తావివ్వకుండా ప్రభుత్వ పని వేళలలను తూచా తప్పకుండా పాటించాడన్నారు. పదవి విరమణ సందర్భంగా కుబేర స్వామిని ఆయన సతీమణి రమాదేవి ని ఆయనతో కలిసి పదో తరగతి ఇంటర్ డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఎల్లారెడ్డిపేట ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు వేరువేరుగా పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

### సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, నవంబర్ 08: ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి చేతుల మీదిగా దీర్ఘకాళిక రుణాలకు సంబందించిన 5గురు రైతులకు గాను 48,50,000 లక్షల రూపాయలను, నారాయణపూర్, బొప్పాపూర్, వెంకటాపూర్, రాగట్ల పల్లె, ఎల్లారెడ్డిపేట చెందిన రైతులకు చెక్కులను అందజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాళిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణి చేయటం జరుగుతుందని అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలియజేశారు. రైతులు ఆర్థిక స్వావలంబన సాదించాలంటే వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రుణాలు అయిన డైరీ, గొర్రెలు, పట్టు పురుగులు, కోళ్ళపెంపకం, బోరు మోటార్ పైప్ లైన్, ల్యాండ్ దేవలప్మెంట్, ట్రాక్టర్, హీర్వేస్టర్ లకు సహకార సంఘాలకు ఇచ్చే ధీర్ఘకాలిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలని కోరారు.



## అయ్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వికలాంగుడిని గుర్తించి ఏదైనా చిన్నపాటి ఉద్యోగం ఇచ్చి ఆదుకోండి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 8: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో అరటి పండ్లు పంపిణీ చేసిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ పుట్టుకతో అంగవైకల్యం కానీ సేవ గుణం. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ వారి తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద ప్రేమ అభిమానంతో శుక్రవారం వేములవాడ రాజన్న ఆలయంలో వృద్ధులకు మతి సిమితం లేని వాళ్ళకి అరటి పండ్ల పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా ప్రతిసారి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు తాను తోచిన విదంగా జరుపుతానని వికలాంగుడు ఓదెల నరేష్ అంటున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువుకున్నాడు 2011 నుండి కాళ్లు అరిగిన గాని ఏమాత్రం ఉద్యోగం రాలేదని కన్నీరు మున్నీరుతో బాధపడుతున్నాడు తన కుటుంబాన్ని పోషించలేకపోతున్నాడు. పోరాడి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ వికలాంగుడికి న్యాయం జరుగుతుంది పలువురు ఆశిస్తున్నారు.

## కలికోట శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే ) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ డివిజన్లోని శ్రీహరి నగర్ లో యూత్ కాంగ్రెస్ సీనియర్ అధ్యక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేసి చిన్న పిల్లలకు పండ్లు బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘు కాలికోట మహేష్, శ్రవణ్,బాలరాజ్, సాదు ప్రతాపరెడ్డి, తూము వినయ్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్ ,సంతు, చిన్నుపాషా సచిన్, శ్రీను, హుస్సేన్ ,డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్పూర్ ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు మారుతి స్వరూప గౌడ్, జహంగీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. మూసాపేటలో చున్నుపాషా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిన్ను పాషా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కూకట్పల్లిలో ఘనంగా సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు పుట్టినరోజు వేడుకలు

కూకట్‌పల్లి, నవంబర్ 8(వాయిస్ టుడే) కూకట్పల్లికి చెందిన సీనియర్ నాయకులు, సినీ నిర్మాత గొట్టిముక్కల పద్మారావు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కూకట్పల్లి లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పద్మారావు నివాసానికి తరలివచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి పూలబుకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కి చెందిన జి పి ఆర్ యువసేన నాయకులు అంబటి రాంబాబు, బాణాల శంకర్, అఖిల్, మేకల రమేష్, జగన్, షహనూర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి కుటుంబ సర్వే శిక్షణ తప్పులు లేకుండా సర్వే చేయాలి

### అన్ని తెలుగులో వ్రాయాలి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 8: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రైతు వేదికలోసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజాకీయ మరియు కుల సర్వే చేయుటకు సి.ఇ.ఓ యస్.వినోద్ ఆధ్వర్యంలో ఎన్యూమనేటర్స్ (84), సుపర్వేజర్స్ (11) లకు టి.ఓ.టి ఉపాద్యాయులు (5)చే శిక్షణ కార్యక్రమము ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది.తేది 09.11.2024 రోజు ఉదయం నుండి ప్రారంబించి, ఎటువంటి తప్పులు లేకుండా అన్ని కూడా తెలుగులో వ్రాయాలని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ బీమ జయశీల, యం.ఆర్.ఓ కాలే నారాయణ రెడ్డి, యం.పి.ఓ. శ్రీధర్, యం.ఇ.ఓ. నర్లుట్ల శ్రావణ్ కుమార్, సూపర్ వైజర్స్, ఎన్యూమరేటర్స్, ఏ.యస్.ఓ ఆకుల పరమేశ్వర్, మండల సిబ్బంది మరియు గ్రామ పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 8: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామంలో మహేష్ – అనూష ల రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని యెల్లేష్ యాదవ్ , సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ , నల్ల మోహన్ ,అమ్మి గల్ల గోపాల్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 8: బోయినపల్లి మండల కేంద్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి ఆద్వర్యం లో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉంటూ రెండోసారి కూడా ముఖ్యమంత్రి గా పదవి చేపట్టి రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూసరవీందర్, మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని యెల్లెష్ యాదవ్ ,మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ , ఏనుగుల కనకయ్య, సంబ లక్ష్మీరాజం,ఉయ్యాల శ్రీనివాస్, నాగుల వంశీగౌడ్, అనుముల హరికృష్ణ, నల్ల మోహన్, గుంటి జలంధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి

వాయిస్ టుడే తొర్రూరు నవంబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్ కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏ ఐ వై హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్ కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సు గా పోరాడుతున్న ఏఐవై హెచ్ పి ఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్ , ఇతర పదవుల్లో నియమించి గౌరవించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వై హెచ్ పి ఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నడిగడ్డ శ్రీనివాస్ , నడిగడ్డ సంపత్ , నడిగడ్డ సదానందం, నడిగడ్డ సోమయ్య, నడిగడ్డ సందీప్, కూతాటి వేణు, అంగిడి ఎల్లయ్య, నడిగడ్డ అంజి, నడిగడ్డ వీరసోములు , ఉప్పులయ్య, వీరేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ కాంపిటీషన్ పోటీలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్



వాయిస్ టుడే తొర్రూర్ నవంబర్ 8: మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వెన్నమాల నరేష్ కుమార్ రజిత దంపతుల కుమార్తె వన్నమాల దష్మిక అనే విద్యార్థిని ఇటీవల జరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలో జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడంతో శుక్రవారం నేషనల్ హ్యూమాన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థిని దష్మీకను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబం నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక, మహబూబాబాద్ జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం విద్యార్థిని విద్యార్థులకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో హ్యూమాన్ రైట్స్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఉమేష్, రాష్ట్ర ట్రెజరర్ నవీన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సభ్యులు రామారాజు, వీరస్వామి, మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంట మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ నాయక్

(నవంబర్ 08 వాయిస్ టుడే ప్రతినిధి మహబూబాబాద్) ప్రతి ఇంట మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటామని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మానుకోట పట్టణంలోని బైపాస్ రోడ్ లో గల తిరుమల నర్సరీని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయకులు సందర్శించి భారీగా ఏర్పాటు చేసిన నర్సరీలో విభిన్న రకమైన పూల మొక్కలు పండ్ల మొక్కలను మానుకోట జిల్లా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చిన నర్సరీ నిర్వాహకులు కామ సంజీవరావును మధుకర్ రెడ్డి లను అభినందించారు నర్సరీ లోని మొక్కలను ప్రజలు తమ ఇళ్ళలో నాటుకొని పచ్చదనాన్ని కాపాడాలని అన్నారు. నిర్వాహకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లను శాలువాలతో సన్మానించి పూల మొక్కలను అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రతాపని పుల్లయ్య ఇనుగుర్తి సుధాకర్, రాందాస్ సుజన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డిఆర్ఓని కలిసిన ముదిగొండ బ్లాస్టింగ్ వలన నష్టపోయిన ఇండ్ల బాధితులు

ముదిగొండ మండలం నవంబర్ 8 వాయిస్ టుడే : శుక్రవారం మధ్యాహ్నం ముదిగొండ గ్రామానికి చెందిన నేషనల్ హైవే వారు గుట్టలకు పేల్చిన బాంబుల వల్ల నష్టపోయిన ఇండ్ల బాధితులు ఖమ్మం జిల్లా రెవిన్యూ అధికారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేషనల్ హైవే వారితో మాట్లాడి సంబంధించిన తాసిల్దార్ తో విచారణ జరిపి బాధితులకు నష్టపరిహారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమ్మూరి స్వాతి, మార్కపూడి శ్రీనివాసరావు, కొమ్మూరి వెంకయ్య, నీరజ, దిగుట్ల ఉమా, కందుకూరి తులసి, రాజేశ్వరి, మల్లారపు నాగమణి భారతి ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

**నేటి నుంచి ఇంటింటికి వెళ్లనున్న ఎన్యుమరేటర్లు**

**అవసరమైన పత్రాలు సిద్ధంగా పెట్టుకోవాలి**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, నవంబర్ 08: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కు సర్వం సిద్ధమైంది. ఆయా ఎన్యుమరేటర్ బ్లాక్ ల పరిధిలో ఇప్పటికే హౌస్ లిస్టింగ్ సర్వే పూర్తి అయింది. జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు సేకరించేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ముగిసింది.

రాష్ట్రంలోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) తెలుసుకోవాలనే సద్దుదేశంతో రాష్ట్ర ప్రభుత్వం సర్వే కు శ్రీకారం చుట్టింది. భవిష్యత్ లో అమలు చేయనున్నప్రతి పథకం, వివిధ ప్రణాళికలకు ఈ సర్వేలో సేకరించిన అన్ని వివరాలు కీలకంకానున్నాయి.

### జిల్లాలో మొత్తం కుటుంబాలు

జిల్లాలో మొత్తం 1 లక్షా 90 వేల 626 ఇండ్లు , 1468 ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఉన్నాయని గుర్తించామని, ప్రతి 150 ఇండ్ల సర్వేకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున కొంతమంది రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 1488 ఎన్యుమరేటర్లు , 160 మంది సూపర్వైజర్లను నియమించామని అన్నారు.

### టామ్ టామ్ నిర్వహించాలి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే షెడ్యూల్ పై టామ్ టామ్ నిర్వహించాలని, ఈరోజు ఎక్కడ సర్వే చేస్తారనే విషయం ప్రజలకు తెలియజేయాలని, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ , పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు.

ప్రతి రోజు నిర్వహించే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఎన్యుమరేటర్ మండల స్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో అప్పగించాలని, ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే ఎందుకు అవసరమైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని, అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు జరిగే సర్వే వివరాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో సేకరించి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని, ఆన్ లైన్ లో సర్వే డేటా ఎంట్రీ పర్యవేక్షణకు నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో 2 సిబ్బందితో బృందం ఏర్పాటు చేయాలని సూచించారు.

### ఒకటిన మొదలైన సర్వే..

రాష్ట్రంలోని అన్ని కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా ఈ నెల 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ చేశారు. అక్కడక్కడా మిగిలిన ఇండ్ల సర్వే కూడా తేదీ 06.11.2024 నుండి 08.11.2024 పూర్తి అయింది. సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. ఇవి రెండు పార్టులుగా విభజించి, 8 పేజీల్లో వివరాలను నమోదు చేయనున్నారు. జిల్లాలోని ప్రతి కుటుంబం వివరాలు సేకరించేందుకు అధికారులు, సిబ్బందికి శిక్షణ ముగిసింది.

### నేటి నుంచి ఇంటింటికీ..

తెలంగాణలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ సర్వేలో మహిళనే గృహ యజమానిగా గౌరవిస్తూ... సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయాలకు సంబంధించిన వివిధ అంశాల్లో సమాచారాన్ని సేకరించనున్నారు.

### ఇవీ ముఖ్యాంశాలు

సర్వేలో మొత్తం 75 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు కాగా, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. ఇవి రెండు పార్టులుగా విభజించి, 8 పేజీల్లో వివరాలను నమోదు చేయనున్నారు.

**పార్టు-1లోని ప్రశ్నలు :** ఈ పార్ట్ లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు, విద్య, ఉపాధి, భూముల వివరాలు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసల సమాచారం, రాజకీయ వివరాలు లాంటి అంశాలు ఉంటాయి.

**పార్టు-2లోని ప్రశ్నలు :** కుటుంబ స్థాయికి సంబంధించిన మొత్తం 17 ప్రశ్నలు ఉంటాయి. వీటిలో 7 ప్రధాన ప్రశ్నలు కాగా, మిగతావి అనుబంధ ప్రశ్నలు ఉంటాయి.

**భూముల వివరాలు :** భూమి వివరాలు సేకరించే క్రమంలో ధరణిలో నమోదైన పట్టా నెంబరు, భూముల రకాలు (మెట్ట, తరి, పడావు) వంటి వివరాలను ఎకరాలుగా ఇవ్వాలి. సాగు విస్తీర్ణం, నీటి వనరు, కౌలు భూమి సాగు వంటి సమాచారాన్ని కూడా ఇవ్వాల్సి ఉంటుంది.

**రిజర్వేషన్లు పొందిన వారికి ప్రశ్నలు :** విద్య, ఉద్యోగం కోసం రిజర్వేషన్ల సదుపాయం పొందినా, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన పథకాలు ఉన్నా, వాటి వివరాలు నమోదు చేయాలి.

**రాజకీయ సమాచార సేకరణ :** ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారి వివరాలు, పదవీ కాలం, నామినేటెడ్ వివరాలను నమోదు చేస్తారు.

**వలసలు, ఉద్యోగం, ఉపాధి వివరాలు :** ఇతర దేశాలకు, రాష్ట్రాలకు వలస వెళ్ళిన కుటుంబ సభ్యుల వివరాలు, కారణాలను అడుగుతారు. ఉపాధి, వార్షిక ఆదాయం, వ్యాపారులైతే వార్షిక టర్నోవర్, సంప్రదాయ కులవృత్తుల వివరాలను నమోదు చేయాలి.

### ఇవి తీసుకోరు.. అపోహలు వద్దు..

సర్వే సమయంలో ఫొటోలు, పత్రాలు తీసుకోరు. కుటుంబ యజమాని ఉండి ఇచ్చిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతారు. అనవసరమైన అపోహలు చెందరాదు.

**ఇతర ముఖ్య అంశాలు :** విద్యా వివరాలు, వైవాహిక స్థితి, దివ్యాంగుల వివరాలు, పశుసంపద, రేషన్ కార్డు నెంబరు, తాగునీటి వనరు, విద్యుత్ సదుపాయం వంటి అంశాలను నమోదు చేస్తారు. ఈ సర్వే ద్వారా తెలంగాణ ప్రభుత్వం కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని సేకరించి, భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా ఉపయోగించుకోనున్నారు.

### అవసరమైన సమాచారం ఇవ్వాలి

సర్వే సమయంలో ఆధార్ కార్డులు, భూమి వివరాలకు ధరణి పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతా దగ్గర ఉంచుకోవాలి. ఈ సర్వే చాలా కీలకం. ప్రతి కుటుంబం అందుబాటులో ఉండి సంబంధిత సమాచారాన్ని ఇవ్వాలి. సర్వేకు వచ్చే వారికీ సహకరించాలని విజ్ఞప్తి.

## న్యూ లక్ష్మీపురంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







ముదిగొండ మండలం నవంబర్ 8 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థినీ,విద్యార్థులందరికీ కేకు,చాక్లెట్లు పంపిణీ చేశారు.. అనంతరం కస్తూర్బా విద్యార్థినులు మరియు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఇరు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్యాడ్లు,పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థినులు డైట్ అండ్ కాస్మొటిక్ చార్జీలు పెంచడంతో థాంక్యూ సీఎం సార్.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు,రేవంత్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల ద్వారా సమర్ధవంతమైన సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**పశు వైద్యశాలలో టాయిలెట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి**

**పశుసంవర్ధక శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, నవంబర్ 08: జిల్లాలో ఉన్న పశు వైద్యశాలల ద్వారా సమర్థవంతంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులతో పశుసంవర్ధక శాఖ పై సమీక్ష నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పశుసంవర్ధక శాఖ పని తీరు, చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పశు వులకు టీకా అందించడం వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న పశు వైద్య ఆసుపత్రులలో సిబ్బంది అందుబాటులో ఉంటూ అవసరమైన వైద్య చికిత్సలు పశు వులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశు వైద్యశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలోని పశు వైద్యశాలలో టాయిలెట్స్ లేవని అధికారులు తెలుపగా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని మంజూరు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో అక్టోబర్ 25 నుంచి జరుగుతున్న 21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం సందర్భంగా విధి కుక్కలు, ఇతర పశువుల వివరాలను కూడా సేకరించాలని కలెక్టర్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయం పరిధిలో ఉండే పశువులకు అవసరమైన వైద్య చికిత్సలు అందించేలా పట్టిష్ట చర్యలు తీసుకోవాలని వాటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు. పశువులలో వ్యాధుల నియంత్రణ కోసం చేపట్టే వ్యాక్సినేషన్ ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వీధి కుక్కలకు యాంటి రాబిస్ వ్యాక్సినేషన్ పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పశు వైద్యాధికారులు, సంబంధించిన తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలు అమలులో రాష్ట్రంలోనే వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచుతా..

**వరంగల్ డి.యం.హెచ్. ఓ డా. సాంబశివ రావు హామీ**

**ఇద్దరు డి. యం.హెచ్. ఓ లకు ఫార్మసిస్ట్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**




వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కాన్ఫరెన్స్ హాలు నందు హన్మకొండ, వరంగల్ జిల్లా ల ఫార్మసిస్ట్స్ సమావేశం ను శుక్రవారం నాడు హన్మకొండ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి వరంగల్, హన్మకొండ జిల్లాల నూతన వైద్యాధికారులు డా. బి. సాంబ శివ రావు, డా. ఎ. అప్పయ్య గారలు ముఖ్య అతిథులు గా హాజరై నారు. ఈ సమావేశంలో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ & ఉమ్మడి వరంగల్ జిల్లా ఐ. యన్. టీ.యూ. సి చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ హాజరై మాట్లాడుచూ ఫార్మసిస్ట్ లకు విపరీతంగా పనిభారం ఉన్నందున ప్రతీ పి హెచ్ సి లో ముగ్గురు ఫార్మసిస్ట్ లు ఉండేలా కృషి చేస్తా మని, కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లందరిని రెగ్యులర్ చేయుట కొరకు, అన్ని జోన్స్ లలో ప్రమోషన్ లు గురించి ఉన్నాతాది కారులతో మాట్లాడుతామని, త్వరలోనే ఫార్మసీ ఆఫీసర్ రావడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ డి ఎం హెచ్ ఓ డా. బి. సాంబ శివరావు గురించి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ లో అంచెలంచెలుగా ఎదిగి సివిల్ సర్జన్ డి.యం. హెచ్.ఓ గా చాలా సీనియర్ డాక్టర్ అని అలాగే చాలా అపార అనుభవం కలిగిన మంచి వైద్యుడు అని, వైద్య ఆరోగ్య శాఖ లో తన సర్వీస్ లో ఎటువంటి మచ్చ లేకుండా నీతి, నిజాయితీ తో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాడని, ఇక ముందు కూడా వరంగల్ జిల్లా ప్రజలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జాతీయ మరియు రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు అమలులో శక్తి వంచన లేకుండా సేవలు అందించి వరంగల్ జిల్లా ను రాష్ట్రం లోనే ఆదర్శవంత మైన జిల్లా గా తీర్చి దిద్దుతారనే నమ్మకం ఉందన్నారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా నాయకులు డా.విజయ్, డా. సుమన్, డా. అర్చన, డా అరుణ్,డా భరత్ కుమార్, డా. ఆచార్య, డా. కిరణ్, డా ఉదయ్, డా కిరణ్ రాజ్ లు మాట్లాడుచూ నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న వరంగల్, హన్మకొండ జిల్లాల డి.యం. హెచ్. ఓ ల కు పూర్తి స్థాయిలో సహకరిస్తా మని, విలేజ్ స్థాయిలో వైద్య సేవలు అందించుట కు తమ వంతు కృషి చేసి రెండు జిల్లా లకు మంచి పేరు తీసుకుని రావడానికి ఎల్ల వేళలా సహకారం అందిస్తామని, ఇద్దరు డి.యం. హెచ్. ఓ లు ఒక బండికి రెండు చక్రాల లాంటి వారని,వారి అపార అనుభవం తో రెండు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఈ సందర్భంగా ఆశా భావం వ్యక్తం చేసారు.

నూతనంగా పదవీ బాధ్యత లు తీసుకున్న సందర్భంగా డా. బి. సాంబ శివ రావు మరియు డా. ఎ. అప్పయ్య లు మాట్లాడుచూ ఉమ్మడి వరంగల్ జిల్లా గా ఉన్నప్పుడు డి.యం. హెచ్. ఓ గా కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలు అమలు లో అవిశ్రాంతముగా పని చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి రాష్ట్ర ఉన్నాతాదికారుల మన్ననలు పొందినామని, ఇప్పుడు చిన్న జిల్లా లు అయినందున ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడాని అవకాశం ఏర్పడింది అన్నారు. సమావేశం అనంతరం డాక్టర్స్ అసోసియేషన్ మరియు ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఇద్దరు డిఎంహెచ్ఓ లని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, సతీష్, వరంగల్ జిల్లా కార్యదర్శి యం.అవినాష్ మరియు రెండు జిల్లా ల ప్రతినిధులు అజిత, వెంకటేశ్వర్లు, విజయ, సునీత, జాన్సీ, జ్యోతి, సృజన, సరలా రాణి, రాకేష్, అన్వేష్, అనిల్, అంజి,సతీష్, అనిత, అనూష తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

**రైల్వేలో రిటైర్ అయిన వారికి మరల పోస్టులు ఇవ్వడాని బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**

**డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ డిమాండ్.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయిన వారికి మరల పోస్టులు ఇచ్చే నిర్ణయాన్ని బీజేపీ, రైల్వే బోర్డు ఉపసంహరించుకోవాలనీడి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు లిక్కి బాలరాజు అధ్యక్షతన డి.వై.యఫ్.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎన్నికల హామీలో ఇచ్చిన హామీలను అమలకు నోచుకోవడం లేదని,ప్రధానంగా యువతకు నిరుద్యోగ భృతినీ ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఆలోచించడం లేదని వారు ఆరోపించారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, అదే విధంగా రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయినా వారికి మరల తిరిగి ఇవ్వాలని బీజేపీ ప్రభుత్వం రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోవడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఆ నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు ఎన్నకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువత సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుడతామనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం అవుతునామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవరుచుకోవాలి

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అధికారులు సిబ్బందికి యోగా తరగతులు ఏర్పాటు: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8: శుక్రవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు సిబ్బందికి యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ తరగతులలో కొత్తగూడెం సబ్ డివిజన్లో పనిచేస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది,ఆర్మడ్ రిజర్వ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.నిత్యం విధులలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీస్ శాఖలోని అధికారులు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు,మానసికంగా కూడా దృఢంగా ఉండే విధంగా చేయడంలో భాగంగానే ఇకపై ప్రతి శుక్రవారం యోగా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనలో వెల్లడించారు.యోగా,ధ్యానం వంటిని అలవాటుగా చేసుకుని నిత్యం సాధన చేస్తే మానసిక ప్రశాంతతతో పాటు దైనందిన కార్యక్రమాలలో ఉత్సాహంగా,చురుకుగా పాల్గొనవచ్చని అన్నారు.కావున పోలీసు అధికారులు సిబ్బంది తమ ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ తరగతుల ఆవశ్యకత తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఆర్ఐలు లాల్ బాబు, సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు సిబ్బంది హాజరయ్యారు.

# సీఎం మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయాలి

**వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి**

**నిర్మాణపరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం**

**డిసెంబర్ 21న మాదిగల ధర్మయుద్ధ సభను జయప్రదం చేయాలి**



హనుమకొండ జిల్లా, నవంబర్ 08(వాయిస్ టుడే): రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల సమావేశం ధర్మసాగర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ మండల నిర్మాణ సదస్సు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మాట్లాడుతూ " సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని ధ్వజమెత్తారు. ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని మండిపడ్డారు. తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేడు అని వారు ప్రశ్నించారు. కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని.. అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే నవంబర్ 16 న మంద కృష్ణ మాదిగ మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమవు తుందని, రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు కొనసాగుతుందని, డిసెంబర్ 21న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమలన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్న, జన్ను దినేష్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగ, గంగారపు శ్రీనివాస్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ ,ఎండి శంషుద్దీన్, కొట్టే అంటోని మాదిగ, %వీజుళీ% నాయకులు కొలిపాక రమేష్ మాదిగ, కొలిపాక కరుణాకర్ మాదిగ, సోంపల్లి అన్వేష్, గంగారపు మధు మాదిగ , సింగార పవన్ మాదిగ, మాచర్ల బాబు మాదిగ, చిలుక రాజు మాదిగ ,గంగారపు అజిత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సంక్షేమ దివాస్‌లో వినతులు స్వీకరించిన ఎస్పి

**సిబ్బంది సమస్యలు పరిష్కారానికి హామీ**

ఏలూరు, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి): పోలీసు సిబ్బంది శాఖాపరమైన సమస్యలపై పోలీస్ సిబ్బంది సంక్షేమ దివాస్ ను ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, ఏ.అర్ సిబ్బంది హొామ్ గార్డ్స్ వారి సమస్యలు గురించి ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు.జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలిసికొని వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఎస్పీ ఆదేశించారు.




## ఇండస్ట్రీ అవార్డ్స్ - 2023 "ప్రశంసపత్రాన్ని" దక్కించుకున్న నవ లిమిటెడ్

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 08 (వాయిస్ టు డే ). పాల్వంచ లోని నవ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డ్స్ - 2023 "ప్రశంసపత్రాన్ని" దక్కించుకున్నది. శుక్రవారం హైదరాబాదు హెచ్.ఐ.సి.సి వేదిక పై తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డు–2023 కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నవ లిమిటెడ్ ప్రతినిధులు కు ఈ అవార్డు అందజేశారు. కంపెనీ సెక్రెటరి , వైస్ ప్రెసిండెంట్ వి.ఎస్. ఎన్ రాజు, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సుల్తాన్బేగ్, జనరల్ మేనేజర్ సి.యస్.ఆర్ యం.జి.యమ్ ప్రసాద్ "తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీ అవార్డ్స 2023 ప్రశంస పత్రాన్ని " అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిలో నవ లిమిటెడ్ చేస్తున్న కృషిని గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ ఎల్ వి శరత్ బాబు ఈ సందర్భం గా పేర్కొన్నారు.

## సాంకేతిక పరిపాలన అంశాలపై ప్రత్యేక దృష్టి..

**చింతలపూడి లిఫ్టు ఇరిగేషన్‌పై కలెక్టర్ సమీక్ష**



రాజమహేంద్రవరం, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి): చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద కోర్టు కేసులు, ఇతర అంశాలపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. కలెక్టరు ఛాంబర్ లో ఇరిగేషన్, చింతలపూడి ఎల్ ఐ, పి ఐ పి, రెవిన్యూ అధికారులతో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ సంబంధ అంశాలపై సమీక్షిస్తూ చింతలపూడి ఎత్తిపోతల పథకం కింద ఉన్న భూములకు సాగు నీరు అందించడంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర భూముల భూసేకరణ చేసినట్లు చెప్పారు. వాటికీ సంబంధించి యధార్థ స్థితి గతులు పై ఇరిగేషన్, రెవెన్యు అధికారులు సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకి కోర్టు ఆదేశాలను అనుసరించి తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్, చింతలపూడి ఎత్తిపోతల పథకం ఇన్చార్జి ఆర్. శ్రీరామకృష్ణ , స్పెషల్ డిప్యూటి కలెక్టరు, (పి ఐ పి) ఆర్ వి రమణ నాయక్, కలక్టరేట్ ఏవో ఎండి ఆలీ, గోపాలపురం, తాళ్లపూడి తహసీల్దార్లు సిహెచ్. విద్యా పతి, బి. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.80 కోట్ల విలువ గంజాయి కాల్చివేత!

భద్రాచలం, నవంబర్ 08 (వాయిస్ టు డే): భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లోని 1132 కేజీల గంజాయిని శుక్రవారం దగ్ధం చేశారు. దీని విలువ రూ.2.80 కోట్లు ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 10 కేసుల్లో పట్టుబడిన గంజాయిని ఏడబ్ల్యుఎం కన్సటింగ్ లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ దహన కేంద్రంలో గంజాయిని దగ్ధం చేయించారు.డిస్పోజల్ కమిటీ అధికారి డిప్యూటి కమిషనర్ జి . జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ పరిధిలోని పది కేసుల్లోని 1132 కిలోల గంజాయిని కాల్చివేతకు అనుమతి ఇచ్చారు. ఈ మేరకు గంజాయిని దహనం చేశారు. ఈ గంజాయి దహన కార్యక్రమంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జి .జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ జి . గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా బేగం సమక్షంలో గంజాయిని దగ్ధం చేయించారు. గంజాయిని దహనం చేయించిన ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.





## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 8: కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు చిన్ని, తూము చౌదరి పార్టీ శ్రేణులతో కలిసి క్యాంపు కార్యాలయం వద్ద రేవంత్ రెడ్డి బర్త్ డే కు సంబంధించిన కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అట్టడుగు స్థాయి నుండి రాజకీయం మొదలుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా విజయం సాధించి, ప్రజా ప్రతినిధిగా పొలిటికల్ కెరీర్ మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి తన శక్తి సామర్థ్యాలతో తక్కువ కాలంలోనే ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టి అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యారని అభినందించారు. తన రాజకీయ వ్యూహాలు, పదునైన విమర్శనాస్త్రాలతో అనతి కాలంలోనే పెద్ద నేతగా గుర్తింపు పొందారనీ రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపించారు. పొలిటికల్ కెరీర్లో ఎన్నో సవాళ్లు, కేసులు ఎదురైన భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొన్నారనీ జైలు జీవితం కూడా గడిపారన్నారు. అయినప్పటికీ చెక్కు చెదరని మనో ధైర్యంతో ప్రత్యర్థులను మట్టికరిపించి ఏకంగా రాష్ట్రానికే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సీఎం హోదాలో ఫస్ట్ బర్త్ డే జరుపుకుంటున్న రేవంత్ రెడ్డికి కొత్తగూడెం నియోజకవర్గం తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, కోనేరు సత్యనారాయణ, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, కౌన్సిలర్ లు వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్య రాంబాబు, బాల పాసి, సుందర్ లాల్ కోరి, వాణిరెడ్డి, హైమావతి, పద్మ, శాంతి, మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌస్, జానీ భాయ్, అయూబ్ ఖాన్ పాల్గొన్నారు.

## గంజాయి కేసులో వ్యక్తికి 10 సంవత్సరాలు జైలు శిక్ష

### లక్ష జరిమానా విధించిన న్యాయస్థానం



చోడవరం, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) అనకాపల్లి జిల్లా, చీడికాడ పోలీస్ స్టేషన్లో నమోదైన గంజాయి స్మగ్లింగ్ కేసులో నిందితుడైన గాడి శ్రీను అనే వ్యక్తికి న్యాయస్థానం పది సంవత్సరాలు కారాగార శిక్ష లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. 17.1.2015 న చీడికాడ పోలీస్ కీ అందిన సమాచారం మేరకు ఎస్సై డి.విశ్వనాథం, సిబ్బంది తో చీడికాడ మండలం, చుక్కపల్లి గ్రామ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు అనుమానస్పద వ్యక్తులు రెండు మోటార్ సైకిల్స్ పై వస్తున్న వారిని తనిఖీ చేయగా అందులో రెండు మూటల్లో 30 కేజీల గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, ఎస్సై డి.విశ్వనాథం న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ కేసులో న్యాయమూర్తి కె.రత్న కుమార్ ముద్దాయి గాడి శ్రీను కు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జరిమానా కట్టని పక్షంలో మరో రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసు అప్పటి దర్యాప్తు అధికారి చీడికాడ ఎస్సై డి.విశ్వనాథం ను మరియు వాదనలు వినిపించిన పీ.పీ ఉగ్గిన వెంకట్రావుని, చీడికాడ పోలీస్ లను మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులందరు వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరు

### – కొండనోళ్ళ నరేష్ బీఎస్పీ జిల్లా కార్యదర్శి

వాయిస్ టుడే నవంబర్ 8 ( సిద్ధిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఈరోజు ఉదయం 9:30 నిమిషాలకు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు నాగేందర్ రెడ్డి, రజినీకాంత్, ,పాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్లు రాములు, యాదగిరి , పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, పాములపర్తి మాజీ ఉప సర్పంచ్ పద్మనర్సింలు ,పాతూరు మాజీ సర్పంచ్ నర్సింహులు,మాజీ వార్డు సభ్యులు చిగురిపల్లి నాగరాజు, క్రాంతికుమార్ గ్రామస్థులు కొండనోళ్ళ నరేష్, చిగురిపల్లి మల్లేష్ ,కర్రోళ్ల రవి,ఒగ్గు లక్ష్మయ్య, ఉప్పరి లక్ష్మయ్య, శరదని శేఖర్,వేణు గౌడ్, లెంకల సురేష్,చిగురిపల్లి మల్లయ్య ,కర్రోళ్ల నర్సింలు, ఉల్లే యాదగిరి, సిద్దారెడ్డి,గణేష్,బొమ్మ కనకరాజు, కొండనోళ్ళ ప్రశాంత్, పాములపర్తి, పాతూరు ,ఇప్పలగూడెం రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండనోళ్ళ నరేష్, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలకుండా చూసుకోవాలని అదేవిధంగా రైతుల ఖాతాలో డబ్బులు సకాలంలో పడే విధంగా ప్రభుత్వం పని చేయాలని అధికారులను కోరారు.



# ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి మహిళ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్




కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 9 : నవంబర్ 9వ తేదీన న్యాయ సలహా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కామారెడ్డి సాందీపని డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టం 1987లో తీసుకువచ్చినప్పటికీ 1995 నుంచి ఆచరణలోకి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థి దశలోనే మహిళ, చిన్నపిల్లలు, వయోవృద్ధులు వరకట్నం చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్తగా వచ్చిన చట్టాలపై, చట్టాలలోని మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించడం, లోకదాలతో నిర్వహించి కేసులను రాజీ కుదురుంచడం అర్హులకు ఉచిత న్యాయ సేవలను అందించడం జరుగుతుందని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయ సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. విద్యార్థులు యువత అంతర్జాలాన్ని సక్రమ మార్గంలో సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ నాగరాణి, సందీపనీ విద్యా సంస్థల చైర్మన్ హరిస్మరన్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాయా సురేష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మోహన్ రావు, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, MA సలీం సిబ్బంది కాజా సామ్యూల్యా ఖాన్, పి ఎల్ వీలు, సీఎం వీలు పాల్గొన్నారు.



## నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేసిన రావికంటి చంద్ర శేఖర్

వాయిస్ టుడే నవంబర్ 8 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ రావికంటి చంద్ర శేఖర్, పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలో శ్రీపతి కిష్టయ్య అంజమ్మ దంపతుల కుమార్తె లక్ష్మి, వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన రావికంటి చంద్రశేఖర్,మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఆర్ బి పి మెమోరియల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా నవ వధువు లక్ష్మి పెళ్లికి,పుస్తే మట్టేలు అందజేయడం జరిగిందని, ఈ పుస్తె మట్టెల పంపిణీ 89వ కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ మల్లం జానకిరాములు, నాయకులు దొడ్డి మల్లేశం, గూడెం సాయిలు, దాచకొండ ఆంజనేయులు, ద్యాప యాదగిరి, శ్రీనివాస్ తుమ్మ శ్రీను, శ్రీపతి నర్సింలు,మధు,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయ స్వామికి లక్ష తమలపాకుల పూజ



జంగారెడ్డిగూడెం, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి): జంగారెడ్డిగూడెం మండలం, గురవాయిగూడెం గ్రామంలో ఎర్ర కాలువ ఒడ్డున తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీకమాస సప్తాహ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం "స్వామివారికి లక్ష తమలపాకుల పూజ" వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు ప్రాతః కాలార్చన, తోమాలసేవ, గోపూజ. నిత్య హోమబలిహరణలు నిర్వహించారు. అనంతరం "స్వామివారికి లక్ష తమలపాకుల పూజ" నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, భక్తులకు ప్రసాదాలు అందజేశారు. సప్తాహ మహోత్సవాలు సందర్భంగా నిరంతర భక్తి గీతాలాపన నిర్వహిస్తున్నారు. స్వామివారి నిత్యాన్నదాన సత్రం లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం 6 గంటలకు నిత్య హోమబలిహరణలు, నీరాజన మంత్రపుష్పములు, దర్బారు సేవ, చతుర్వేదాధ్యయనం నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి, సహాయ కమిషనరు ఆర్.వి. చందన తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వాయిస్ టుడే నవంబర్ 8 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి): జగదేవపూర్ తెలంగాణలో తిరుగులేని నాయకుడిగా కోట్లాదిమంది అభిమానులు సంపాదించుకున్న ఏకైక నాయకులు సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,జన్మదిన సందర్భంగా జగదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాల జీవితంలో నిబంధనతో ఉండే నాయకుడిగా ఆయన మరిన్ని మైలురాళ్ళు దాటాలని ఆకాంక్షిస్తూ.. తెలంగాణలో తిరుగులేని నాయకుడిగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న. ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజల గుండెల్లో ఆయన స్థిరస్థాయిగా నిలిచిపోవాలని దేవుని ప్రార్థిస్తున్నా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క ఇల్లు కూడా వదలిపెట్టకుండా హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 8: శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. హౌస్ లిస్టింగ్ చేసి ప్రతీ ఇంటికి స్టిక్కరింగ్ చేశారా, లేదా అనేవి మండల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రతీ వి. ఐ. పి. ఇళ్లు లిస్టింగ్ చేశారా, లేదా అనేది కూడా పరిశీలించాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ గ్రామ పంచాయతీల వారీగా నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న హౌస్ లిస్టింగ్ పనిని త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వే పనులను కూడా చేపట్టి ప్రతీ అంశం వారీగా, ప్రతీ వ్యక్తి యొక్క సమాచారాన్ని బుక్ లెట్ ప్రకారం సేకరించాలని తెలిపారు. మండలాల వారీగా హౌస్ లిస్టింగ్ వివరాలను సేకరించి సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు కృషి..

### మంత్రి కందుల దుర్గేష్..




రాజానగరం, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) ఎంతో విశిష్ట చరిత్ర కలిగిన ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఆంగ్ల విభాగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్(కాప్స్) సంయుక్త ఆధ్వర్యంలో "ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం సదస్సు" శుక్రవారం తో ముగిసింది. సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కందుల దుర్గేష్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కాప్స్ అధికారులు డాక్టర్ కర్రి రామారెడ్డి, సి.హెచ్.విజయానంద ఆదిత్య, కన్వీనర్లు ఆచార్య కె. శ్రీరమేష్, ఆచార్య డి.జ్యోతిర్మయి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆదికవి నన్నయ, టంగుటూరి ప్రకాశం పంతులు, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయులు నడయాడిన రాజమహేంద్రవరంలో ఇటువంటి సదస్సు నిర్వహించడం సంస్కృతి వైభవాన్ని పెంచేందుకు నాంధీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోస్తా తీరం నాగరికతకు నెలవు అన్నారు. రాష్ట్రంలో ఎన్నో కళారూపాలు ఉన్నాయని వాటిని సినిమా వైపు మాత్రమే కాకుండా స్వీయ అభిలాష తో స్వీకరించి ఆధరించాలన్నారు. తెలుగు వారికి మాత్రమే ఉన్న గొప్ప సాహిత్య రూపం పద్య నాటకం, పౌరాణిక నాటకాలు అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో నిర్వహించిన నంది నాటకోత్సవాలలో పద్య నాటకాలకు ఎంతో ఆధరణ కనపడిందన్నారు. కేరళాను మించిన అందాలు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయాన్నారు. తెలుగు భాషా చాలా ప్రాచీనమైన భాషా అని, దానికి లిఖిత పూర్వక ఆధారాలు భద్రపరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి ప్రపంచ దేశాలకు తెలియ చెప్పాలన్నారు. రాష్ట్రం నలుమూలల ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి సంస్కృతి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. చరిత్రను అర్థం చేసుకుంటేనే భవిష్యత్ ను నిర్మించుకోగలమని అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో బలంగా నిలబడటానికి నేడు ఉన్న మంచి టీమ్ కృషి చేస్తుందని, వారికి సహకారాన్ని అందిస్తామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసేందుకు పాటుపడతామని చెప్పారు. కోటిలింగాల కొట్టుకొని పోకపోతే రాజమహేంద్రవరం మరో కాశీ అయ్యేదని, కానీ వీరేశలింగం వంటి సంఘ సంస్కర్త దేశాన్ని చైతన్య పరిచారని ఆరుద్ర వ్రాసిన వేదంలా ఘోషించే గోదావరి పాటలో విషయాలను తెలియజేస్తూ నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను అభినందించారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.సమావేశానికి ముందు కూచిపూడి డిప్లొమా విద్యార్థులు ప్రదర్శిన వేదంలా ఘోషించే గోదావరి నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కాప్స్ వారి "ఆంధ్రప్రదేశ్ దిగ్దర్శనం" అనే పుస్తకాన్ని, వీసీ వై. శ్రీనివాసరావు రూపొందించిన "జియలాజికల్ మ్యాప్" ను, ఆంధ్ర శక్తి వారి "ఈట్ టూ ఫీడ్" పుస్తకాలను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..



అనకాపల్లి, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ మోసాలను సులువుగా ఛేదించవచ్చునని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. అటువంటి నేరాల కు పాల్పడే వ్యక్తులను వదిలి పెట్టమని ఎస్పీ హెచ్చరించారు. అనకాపల్లిలో ఎస్.ఆర్ శంకరన్ సమావేశ మందిరం లో సైబర్ నేరాల దర్యాప్తు కు చేపట్టాల్సిన మెళుకవులు, సాధించాల్సిన నైపుణ్యం అనే అంశంపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ సైబర్ మోసాల కేసులను,సోషల్ మీడియా కేసులు దర్యాప్తుకు సంబంధించి ప్రత్యేకమైన టూల్స్ ద్వారా ఖచ్చితమైన సమాచారం, నేరానికి పాల్పడిన ప్రదేశం గుర్తించవచ్చునన్నారు. దర్యాప్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చేసుకోవడం ద్వారా అధికారులు సైబర్ నేరాల కేసులను కనిపెట్టవచ్చన్నారు. సైబర్ నేరాల జరిగిన వెంటనే ఫిర్యాదు ఇచ్చినట్లయితే నగదు పోకుండా రక్షించవచ్చన్నారు. అనకాపల్లి జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు కోటి 20 లక్షల రూపాయలు పట్టుకున్నట్లు సంబంధిత కోర్టులు ద్వారా త్వరలో బాధితులకు అందజేస్తామని ఎస్పీ వెల్లడించారు.రానున్న రోజుల్లో చోరీ లలో పోగొట్టుకున్న నగదు కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకునే అవకాశం ఉందన్నారు. అధికారులు ఇటువంటి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా పటిష్టమైన దర్యాప్తు చేసి ప్రజల కు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు ప్రజలకు వివిధ పద్ధతులలో జరుగుతున్న మోసాల పై అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నిపుణులు సాయి రామానుజ పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సైబర్ మోసాల, నేరాల కేసులను దర్యాప్తు చేసే అధికారులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, సాంకేతిక నైపుణ్యాన్ని మెరుగు పర్చుకుని, భవిష్యత్తులో పోలీసుశాఖ కు పెను సవాలుగా నిలిచే సైబర్ క్రైం కు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ వ్యక్తిగత సమాచారాన్ని అందించ వద్దన్నారు. చాలామంది అత్యాశతో, అవగాహన లోపంతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. సమావేశంలో సైబర్ నిపుణులు సాయి రామానుజ మాట్లాడుతూ సైబర్ నేరాలను, మోసాలను ఛేదించడం చాలా సులభమని, అందుకు అవసరమైన అవగాహన, వృత్తి నైపుణ్యం దర్యాప్తు అధికారులకు అవసరమన్నారు. కొన్ని మేళకువలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధించ గలిగితే చాలా సైబర్ మోసాలను చేధించ వచ్చునన్నారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ వేదికగా జరుగుతున్న వేధింపులు, ఓ.టి.పి. ఫ్రాడ్స్, ఆర్థిక మోసాలు, మొబైల్ లోను యాప్స్ వంటి నేరాల్లో దర్యాప్తు ఏవిధంగా చేయాలి, సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలి, నిందితులను ఏవిధంగా గుర్తించాలన్న విషయాలను పోలీసు అధికారులకు చక్కగా వివరించారు. సైబర్ కేసుల దర్యాప్తులో వ్యవహరించాల్సిన తీరును, ఐపి అడ్రసులు, నిందితులను గుర్తించుకుటకు మెళుకవలను తెలియజేసి, కేసుల దర్యాప్తులో తన సహకారాన్ని అందిస్తానన్నారు. అనంతరం, సైబర్ నిపుణులు సాయి రామానుజ ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. శిక్షణ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జీ.ఆర్.ఆర్. మోహన్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, ఐటి కోర్ సిబ్బంది, అనకాపల్లి మరియు అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన సిఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



భద్రాచలం, నవంబర్ 08 (వాయిస్ టుడే): వివిధ ఆదివాసి గిరిజన గ్రామాలనుండి నిరుపేదలైన గిరిజన కుటుంబాలు వైద్యం చేయించుకోవడానికి ఏరియా హాస్పిటల్ కి వస్తూ ఉంటారని సంబంధిత మెడికల్ సిబ్బంది రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి సరైన వైద్య సేవలు అందించాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులను అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వైద్యం చేయించుకోవడానికి తప్పనిసరిగా ఆదివాసి గిరిజన కుటుంబాలు వస్తూ ఉంటారని వారికి సరి అయిన వైద్య సేవలు అందించి సరిపడా మందులు ఇచ్చి పంపించాలని అన్నారు. ఆస్పత్రి పరిసరాలు మరియు వార్డులలో పరిశుభ్రతను పాటించాలని, డాక్టర్లు సమయపాలన పాటించి రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని, సిబ్బంది కూడా రోగులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం ఏఆర్టీ సెంటర్, పిల్లల సంరక్షణ కేంద్రం,ల్యాబ్, లేబర్ రూమ్స్, మార్చురీ గది, ఆయుర్వేద వైద్యశాల సందర్శించి రోగుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ , ఆర్ ఎం వో డాక్టర్ సంతోష్ , డాక్టర్ విజయారావు, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ ప్రమీలారాణి పాల్గొన్నారు.



## యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై అధికారులతో ముగిసిన ముఖ్యమంత్రి సమీక్ష

### టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేసిన సీఎం. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్న సీఎం టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్న సీఎం. గోశాలలో గోసంరక్షణకు ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్న సీఎం. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండదని గుర్తుచేసిన సీఎం. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన సీఎం. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్న సీఎం బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్న సీఎం. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలన్న సీఎం. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం.

మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలని అదేశించిన సీఎం. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్న సీఎం. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని తేల్చి చెప్పిన సీఎం. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన సీఎం.

# కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



సూర్యాపేట: నవంబర్ 8(వాయిస్ టుడే ప్రతినిధి). కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీఅన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో చేసినఅప్రజాస్వామిక విధానాలను విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. తాము అధికారంలోకి వస్తే గడీల పాలన ఉండదని ప్రజా పాలన ఉంటుందని చెప్పిన రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న నేటికీ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తక్షణమే రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. హైదరాబాదులో హైడ్రా పేరుతోహడావుడి చేస్తూ ఆ పేరుతో అవినీతి అక్రమాలకు తెరలే పేరని విమర్శించారు. హైడ్రా పేరుతోపేదల ఇండ్లను కూల్చితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రాలో ఇల్లు కోల్పోతున్న పేదలకు నష్టపరిహారంతో పాటు పునర్వాసం కల్పించిన తర్వాతనే పేదల ఇళ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలందరికీఇవ్వాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం సమంజసం కాదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికిఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిఅన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ప్రభుత్వమే కొనుగోలు ఇండ్లు నిర్మించాలని కోరారు. రాష్ట్రంలోఅధికారంలోకి రావాలనిబిజెపి,బిఆర్ఎస్ పార్టీలు గోటికాడి నక్కలాగా చూస్తున్నాయనిఅన్నారు.రానున్న రోజుల్లోరాష్ట్రంలోని 10 వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా విశాల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర మహాసభలు పూర్తిచేసి మహాసభల అనంతరం ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్, బిజెపి, బి ఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా వామపక్షాలు ఎదగడం ఖాయమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిత్య అవసర వస్తువుల ధరలను పెంచిపేద,మధ్యతరగతి ప్రజలపైతీవ్ర భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోసిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, సిపిఐ (ఎం )జిల్లా కమిటీ సభ్యులుఎల్గూరి గోవింద్,వేల్పుల వెంకన్న,జిల్లపల్లి నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం,చిన్నపంగా నరసయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, సిపిఐ (ఎం) పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ పాల్గొన్నారు.



## తలసేమియా చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం

### 283 యూనిట్ల రక్తసేకరణ

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 8 : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైందని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానం చేయడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం జరిగిందని రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు. పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కి తలసేమియా సికిల్ సెల్ సొసైటీ పురస్కారాన్ని అందజేయడం జరిగింది.55 వ జన్మదినం సందర్భంగా 55 కేజీల కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక యూనిట్ల రక్తాన్ని కామారెడ్డి జిల్లా నుండి తలసేమియా చిన్నారుల కోసం అందజేయడం జరిగిందని ఇప్పటివరకు 4500 యూనిట్లపైగా రక్తాన్ని రెండు సంవత్సరాల కాలంలోనే అందించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులు నమోదు కావడం జరిగిందని తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు మహమ్మద్ జమీల్ అహ్మద్, వెంకటరమణ,పుట్ల అనిల్ కుమార్, వివిధ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## కోహెడలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)నవంబర్ 08: సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి కేకు కట్ చేసి పార్టీ నాయకులకు తినిపించారు. టపాసులు కాల్చి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.కోహెడ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ జన్మదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ప్రజా సైన్స్ వేదిక అవగాహన కార్యక్రమం




నెల్లూరు, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని ప్రజాసైన్స్ వేదిక నెల్లూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శాస్త్రి నగర్ ఎస్సార్ భారతి ఆంగ్ల మధ్య పాఠశాల 8 9 10 తరగతి విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ కు కారణాలు,క్యాన్సర్ లక్షణాలు, క్యాన్సర్ నివారణకు ఉన్న చికిత్సా విధానాలు తెలిపారు. ఈ సందర్భంగా వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ కాన్సర్ నివారణా దినోత్సవం నవంబర్ 7 వ తేదీన నిర్వహించడం జరుగుతుంది.భారత దేశ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ క్యాన్సర్ పై అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని 2014న ప్రారంభించారు అని తెలిపారు. భారత దేశంలో మరణాలకు క్యాన్సర్ ప్రధాన కారణం.2022లో 9,30,000 కంటే ఎక్కువ క్యాన్సర్ సంబంధిత కేసులు నమోదయ్యాయి.నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ నివేదిక ప్రకారం ప్రతి తొమ్మిది మంది లో ఒకరు తమ జీవిత కాలంలో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది అని అన్నారు. భారత దేశంలో అత్యంత సాధారణమైన క్యాన్సర్ రకాలు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ మరియు నోటి క్యాన్సర్, పొగాకు వినియోగం ఎక్కువ క్యాన్సర్లకు కారణం అవుతున్నాయి అన్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం నియంత్రించాలి,క్యాన్సర్ పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి అని సతీష్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మల్లికార్జున, అర్షాద్ తదితరులు పాల్గొన్నారు.




## మేమున్నాం అని అభయమిస్తున్న "అభయ మహిళ రక్షక దళం"..

### జిల్లాలో విస్తృతంగా గస్తీలు..

ఏలూరు, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జిల్లా వ్యాప్తంగా మహిళా సిబ్బందితో కలిసి బస్టాండ్ ప్రాంతంలో విద్యార్థినీలు, ప్రజల పై, హైస్కూల్లో కాలేజీలు వద్ద ఎటువంటి ఆకతాయిల వేధింపులు జరగకుండా అభయ మహిళా రక్షక దళం గస్తీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు స్కూల్,హైస్కూల్లో, కాలేజీల వద్ద విద్యార్థులకు రక్షణ కవచంగా అభయ రక్షక దళం గస్తీ తిరుగుతూ విద్యార్థులకు మరియు ప్రజలకు పోలీసులు ఉన్నారు అనే ధైర్యాన్ని నింపారు. ఇదే సందర్భంలో మహిళా చట్టాల గురించి ఏదైనా ఉపద్రవం జరిగిన వెంటనే ఎవరిని సంప్రదించాలనే దానిపై డయల్ 112 కు ఫోన్ చేస్తే పది నిమిషాల వ్యవధిలో ఆపదలో ఉన్న వారికి మహిళా సిబ్బంది రక్షణ కల్పిస్తామని గస్తీ లో ఉన్న సిబ్బంది స్థానికంగా అవగాహన కల్పించారు.



## గంజాయి స్వాధీనం వ్యక్తి అరెస్ట్

ప్రత్తిపాడు, నవంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఒక యువకుడుని 21 కేజీలు గంజాయితో ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిన నేపథ్యంలో పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్డిపిఓ డి. శ్రీహరి రాజు ప్రత్యేక పర్యవేక్షణలో శుక్రవారం గంజాయి అక్రమంగా తరలిస్తున్న నల్గొండ జిల్లా సూర్యాపేట మండలానికి చెందిన కోలా మణికంఠ అనే యువకుడిని ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఒడిస్సా రాష్ట్రం,మల్కాన్ గిరి జిల్లా, పసుపులంక ఆటవి ప్రాంతం నుండి హైదరాబాదు కి 21 కేజీలు గంజాయిని తరలిస్తూ తుని నుండి రాజమండ్రి వెళ్లే రహదారి ప్రత్తిపాడు మండలం, రాచపల్లి గ్రామ శివారున గంజాయితో ఉండగా ప్రత్తిపాడు పోలీసులు ఆ యువకుడిని అరెస్ట్ చేశారు. గంజాయి అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేయడంలో కృషిచేసిన పెద్దాపురం సబ్ డివిజన్ ఎస్ డి పి ఓ డి. శ్రీహరి రాజుని, ప్రత్తిపాడు సిఐ బి. సూర్యఅప్పారావుని ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం ని మరియు ప్రత్తిపాడు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

## తనంత తాను వెళ్లి రక్తదానం చేసిన పోలీస్ ఆఫీసర్



కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 8 : శ్రీధర్ సార్ గాంధీ హాస్పిటల్ లో ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా రెస్పాండ్ అయ్యి తమంతట తాను వెళ్లి రక్తదానం చేయడం జరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసే మీరు ఎంతో మంది యువతకు ఆదర్శం అని రక్తదాత డోనర్ శివప్రసాద్ అన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖోఖో పోటీలకు కర్ని బాలిక ఎంపిక



మక్తల్ , నవంబర్8 వాయిస్ టుడే ప్రతినిధి: ఈ నెల 7న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు ఖో ఖో స్కూల్ గేమ్స్, నాగర్ కర్నూల్ జిల్లా జడ్పిహెచ్ఎస్ తాండ్రలో జరిగిన జిల్లా స్థాయి ఖో ఖో ఎంపికలో మక్తల్ మండలం జడ్పీహెచ్ఎస్ కర్ని పాఠశాల బాలిక రవళిక పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి 68వ స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఖో ఖో పోటీలకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, పిడి. బి.రూప తెలిపారు. పిడి బి.రూప మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయి ఖో ఖో క్రీడలకు పాఠశాల నుండి 40 మంది బాలబాలికలను ,జాతీయ స్థాయికి ఖో ఖో క్రీడలకు 8 మంది బాలికలను పంపించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు ఖో ఖో పోటీలకు ఎంపికైన రవళిక ఈనెల 9 నుండి 11 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటుందని ఎన్ ఐ ఎస్ ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన రవళికను, అందుకు కృషిచేసిన పిడి. బి.రూపను పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, ఉపాధ్యాయ బృందము, గ్రామ ప్రజలు అభినందించారు. పిడి రూప ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా 17 సంవత్సరాల లోపు బాలికల ఖో ఖో జట్టు కోచ్ గి జిల్లా జట్టు తరుపున వెళ్ళిందని పాఠశాల జి హెచ్ ఎం .వెంకటయ్య గౌడ్ తెలిపారు.

# ఆమెపై కక్ష సాధింపు ఎందుకు!?

**ఆధిపత్య అగ్రవర్ణాల పోరులో**

**నలుగుతున్న రూరల్ సబ్ రిజిస్ట్రార్**

**ఇదంతా కార్యాలయం చుట్టూ ఉన్న**

**డాక్యుమెంట్ రైటర్ల పనే**




ఖమ్మం జిల్లా నవంబర్ 8 వాయిస్ టుడే : దొంగే.. దొంగ... దొంగ అన్న చందంగా ఉంది ఖమ్మం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ చుట్టూ ఉన్న కొంతమంది డాక్యుమెంటర్ రైటర్ల పని వీరి గుత్తాధిపత్యములోనే అంతా నడవాలి మరెవరు డాక్యుమెంట్ రైటర్లు ఇక్కడికి రావద్దు! వారు తాన!! అంటే తందాన అనాలి అట! లేకుంటే వారే పత్రికలకు ఎలక్ట్రాన్ మీడియాకు సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు రాయిస్తారు వీరే పోలీస్ ఇంటిలిజెన్స్ ఎస్ బి వారికి చెప్పి మాట్లాడించి బ్లాక్ మెయిల్ చేయిస్తారు.. ఇంటి దొంగల్ని ఈశ్వరుడైనా పట్టలేరన్న చందాన అక్కడ డాక్యుమెంట్ రైటర్ల తీరు ఉంది ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ పరిధిలోని రూరల్ మండలం చింతకాని, ముదిగొండ, సింగరేణి, కామేపల్లి తదితర మండలాలు ఉన్నవి ఆయా మండలాల ప్రాతినిధ్యం వహిస్తున్న కొంతమంది నిరుద్యోగ యువత ఉపాధి కోసం పని నేర్చుకొని ఆ మండలాల నుండి డాక్యుమెంట్లు పట్టుకొని వస్తా ఉంటే ఇక్కడ స్థానికంగా రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ ఉన్న కొంతమంది డాక్యుమెంట్ రైటర్లకు మింగుడు పడటం లేదు మండలాల నుండి వస్తున్న డాక్యుమెంట్ రైటర్ లను చూసి ఓర్వలేక పోతున్నారనేది ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టు ఇదంతా సబ్ రిజిస్టర్ పై నుండి వెళ్లిపోతుండడంతో.. ఆమె ఒక మహిళ కావడం తప్పా!? కొంతమంది ఇదే పనిగా పనికట్టుకొని వార్తలు రాస్తున్నారు మన పక్కనే ఉన్న కూసుమంచి మండలం కానీ వైరా మండలం కానీ మధిరలో కానీ ఇటువంటి ఫేక్ వార్తలను సృష్టించడానికి కూడా చేతులు రాని వారు ఉంటే మరి ఇక్కడ ఎందుకు పెట్రేగి పోతున్నారు !? డాక్యుమెంట్ రైటర్లు సీనియర్లు కొంతమంది ఆదిపత్య కులాల మధ్య ఎస్సీ బీసీల మధ్య వివక్ష సూక్ష్మంగా కనిపిస్తోంది ఇదంతా సబ్ రిజిస్టర్ మీదనుండే వెళ్లిపోవడం కొంత బాధ ఆవేదన ఇక్కడ ఎవ్వరు పని చేయలేరనేది కొంతైతే చేయనివ్వరనేది స్పష్టంగా కనిపిస్తుంది.



**మేడం అన్ని పత్రాలు అడగడం తప్పా**

గ్రామీణ ప్రాంతంలో ఉన్న గ్రామ కంఠం భూముల్లో ఇండ్లు మరియు వెంచర్లు ఇతర రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో అన్ని పత్రాలు ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని అనడమే వీరికి తప్పు అవుతుంది మేము ఏ పర్మిషన్ తేలేము కానీ మాకు రిజిస్ట్రేషన్ చేయాలి లేదంటే మీడియాతో చెప్తాం అది ఇది అని కొంతమంది పని కట్టుకొని చేస్తున్న పని ఇకనైనా ఇలాంటి చర్యలను మానుకొని సీనియర్లు ప్రస్తుతం వస్తున్న జూనియర్లు గా ఉన్న డాక్యుమెంట్ రైటర్లు సమన్వయంతో పనిచేస్తేనే ఏదైనా సాఫీగా కొనసాగుతుంది లేకుంటే ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకొని ప్రజలని ఇబ్బంది పెట్టే విధంగా ఉంటే డాక్యుమెంట్ రైటర్లతో పాటు రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు కూడా ఇబ్బందులకు గురి కాక తప్పదు! అంతేకాకుండా ప్రభుత్వ ఆదాయానికి వచ్చే నిధికి గండి కొట్టే దిశగా ఈ చర్యలు కొనసాగుతున్నవి.

బెదిరింపులకు పాల్పడుతున్న ఆన్లైన్ పేపర్ల జర్నలిస్టులు కొంతమంది గుర్తింపు లేని అసలు అక్రెడిటేషన్ లేని కొంతమంది ప్రత్యేకమైన పేరు తో సబ్ రిజిస్టర్ను బెదిరించడం ఆనవాయితీగా వస్తోంది దీనికి ఫులిస్టాప్ పెట్టే నాథుడే కనిపించడం లేదు గతంలో పనిచేసిన కొంతమంది సభ రిజిస్టర్లు ఈ రకమైన వేధింపులకు గురై సస్పెండ్ అయిన సంగతి విధితమే రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఆనవాయితీ అనాలా లేక అలా జరగడం సంతోషంగా అని చెప్పుకోవాలా!? కొంతమంది మిత్రులు దీనిని ఆలోచించాలి.

గ్రామీణ ప్రాంతంలో గ్రామ కంఠం స్థలంలో ఉన్న ఇండ్లురిజిస్ట్రేషన్ చేయించడం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం. మండలాల్లో వివిధ గ్రామాల్లో ఉన్న గ్రామకంఠం భూముల్లో ఉన్న ఇళ్ల స్థలాలకు ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది కొంతమంది ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించి సూక్ష్మ రుణాలు తీసుకుంటున్నారు ఈ నేపథ్యంలోనే కార్యదర్శి ధ్రువీకరణ పత్రంతో పాటు పర్మిషన్ మ్యాపు, బ్లూ ప్రింట్ లాంటి పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు కొన్ని మండలాల్లో అయితేనే ఇంటి పన్ను లింకుగా రిజిస్ట్రేషన్ సాఫీగా సాగుతున్నవి ఏది ఏమైనా సాఫీగా జరిగే రిజిస్ట్రేషన్ నిలుపుదల చేస్తే ప్రభుత్వ ఆదాయానికి గండితోపాటు రుణాలు తీసుకునే ప్రజల్ని మనం ఇబ్బందులు గురి చేసిన వారు అవుతాము అంతా సమన్వయంతో కలిసి పని చేసుకుంటే రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మంచి పేరుతో పాటు ప్రజల పనులు సాఫీగా సాగుతాయి అనే భావన అందరిలో ఉంటేనే ముందుకు సాగుతోంది లేదంటే ఎప్పుడూ ఖమ్మం రూరల్ ఒక వివాదాల ముద్ర గానే కొనసాగుతోంది.





# విజయవంతమైన ఆర్ వి ఫౌండేషన్ మెగా రక్తదాన శిబిరం!

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహణ..!**

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..!**

వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 08 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బోడుప్పల్,పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్ వి ఫౌండేషన్ సౌజన్యంలో రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో నిర్వహించిన "మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిధులు మాట్లాడుతూ తుంగతుర్తి రవి ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అందులో జంట కార్పొరేషన్ల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రేవంతన్న జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం చేయటం సంతోషకరమణి, అలాగే తుంగతుర్తి రవి RV ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామజిక కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.

**తుంగతుర్తి రవి మాట్లాడుతూ..**

గత మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలను పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,సుమారు 200 మందికి పైగా దాతలు రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల మేయర్లు,డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు,నాయకులకు మేడ్చల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మున్సిపల్ అధ్యక్షులు,అన్ని విభాగాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, రక్త దాన కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేషన్ ప్రజలకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలి**

**రైతు భరోసానిధులు వెంటనే విడుదల చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



కోదాడ/నడిగూడెం: నవంబర్8 (వాయిస్ టుడేప్రతినిధి) ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ నడిగూడెం మండలం 8వ మహాసభకు సిపిఎం మండల కమిటీ సభ్యులు కోరుట్ల శ్రీను, పసుపులేటి నాగమణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు తప్ప నేటికీ కొనుగోలు ప్రారంభం కాకపోవటం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, విద్యా, ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు ఆరోపించారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 30 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు బెల్లంకొండ రామస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నడిగూడెం మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,జిల్లా పెళ్లి నరసింహారావు,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, షేక్ సైదా హుస్సేన్, షేక్ బాబు, కాసాని కిషోర్,బెల్లంకొండ హనుమయ్య,హనీపూ, మల్లెల వెంకన్న, పసుపులేటి వెంకటేశ్వర్లు, వీరబోయిన సైదులు, షేక్ మస్తాన్, రామిరెడ్డి, తిరుపతయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వ్యాపార సంస్థలకు ధీటుగా ఆప్కోలు

## పుట్టపర్తిలో ఆప్కో షో రూమ్ ను ప్రారంభించిన మంత్రి పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి

## రాష్ట్రంలో మరో 7 షో రూమ్‌ల ఏర్పాటు

## నేతన్నలకు గౌరవ ప్రదమైన జీవనం అందించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం

## త్వరలో కేంద్ర, రాష్ట్ర పథకాలపై అవగాహన కార్యక్రమాలు

## మంత్రి సవిత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



అనంత పురం నవంబర్ 08 వాయిస్ టుడే : చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్తగా మరో 7 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేయనున్నామని, ప్రైవేటు వ్యాపార సంస్థలకు ధీటుగా షోరూమ్ లను రూపొందిస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలిపారు. పుట్టపర్తిలోని ఆప్కో షోరూమ్ ను మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పుట్టపర్తిలో ఆప్కో షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 2014-19 చంద్రబాబు ప్రభుత్వ పాలన చేనేతకు స్వర్ణయుగమన్నారు. ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి, చేనేత కార్మికులకు ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తరవాత వచ్చిన జగన్...చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిలిపేశారన్నారు. ప్రభుత్వం నుంచి చేయూత అందకపోవడంతో, గడిచిన అయిదేళ్లలో ఎందరో నేతన్నలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చేనేత రంగానికి మంచిరోజులు వచ్చాయన్నారు. నేతన్నలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారన్నారు. 2014-19లో అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. అదే సమయంలో కొత్త పథకాలను కూడా అమలు చేయడానికి ప్రణాళికలు సైతం సిద్ధం చేశారన్నారు. దీనిలో భాగంలో చేనేత వస్త్రాల తయారీకి సబ్సిడీలు అందజేస్తున్నారన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు.

### ఈ ఏడాదిలో 10 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు

ప్రస్తుత ఏడాదిలో కొత్తగా 10 ఆప్కో షోరూమ్ లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఇప్పటికే రెండు షోరూమ్ లు ప్రారంభించామని, ప్రస్తుతం పుట్టపర్తిలో మూడో షోరూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవే కాకుండా త్వరలో మరో 7 షో రూమ్ లను ప్రారంభించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నేతన్నలు తయారు చేసే వస్త్రాలను కేవలం ఆప్కోలోనే కాకుండా అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జియో మార్ట్ వంటి ఈ కామర్స్ లోనూవిక్రయిస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తూ, నేతన్నలకు ఆర్థిక వృద్ధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, గుంటూరులో చేనేత బజార్లు ఏర్పాటు చేశామన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్ ను స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించి... చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారన్నారు. ఆయా నగర ప్రజల నుంచి చేనేత వస్త్రాల వినియోంపై విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకూ చెందిన చేనేత వస్త్రాలు ఆప్కోలో లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులకు అండగా ఉండాలని మంత్రి సవి కోరారు.

### పథకాలపై అవగాహన కార్యక్రమాలు

ఆప్కోలను ప్రైవేటు వ్యాపార సంస్థలకు ధీటుగా నెలకొల్పుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అదే సమయంలో ప్రస్తుత ట్రెండ్ కు తగ్గట్లు చేనేత వస్త్రాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఇందుకోసం నేతన్నలకు నూతన డిజైన్లపై శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. మగ్గాలు వినియోగించే చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాలకు వినియోగించే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించామన్నారు. చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కార్యక్రమాలు త్వరలో చేపట్టనున్నామని మంత్రి వెల్లడించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వం భరించేలా సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత పరిశ్రమకు అండగా ఉంటూ, నేతన్నలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆప్కో ఎండీ పావనమూర్తి, ఆర్టీవో సువర్ణ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చాలనే మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టండి

## రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ



సూర్యాపేట ,నవంబర్ 8(వాయిస్ టుడే ప్రతినిధి) దేశంలో నేడు బిజెపి ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుందని, దేశ ప్రజల సమైక్యతకు భంగం కలిగిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంబీఎన్ భవన్ లో కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 110 దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి విభిన్న వైవిధ్యాలు కలిగిన దేశంలో దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైన నిలబెట్టడానికి, కులం మతం భాషా ప్రాంతం అతీతంగా ప్రజలందరికీ సమాన హక్కులు ఉండే విధంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. ప్రాచీన మనువాద సంస్కృతి సైదాంతిక భూమిక కలిగి ఉన్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి అంబేద్కర్ ఆలోచనలను తుద ముట్టించటానికి కుట్రలు కుతంత్రాలు చేస్తుందని విమర్శించారు .రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక శక్తులు సమైక్యం కావాలన్నారు.

చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 పేర్కొంటుందని చెప్పారు. దేశ ప్రజలందరూ మత చాందస మూఢవిశ్వాసాల మాటున ఉన్నారని చెప్పారు మత రాజ్యాలన్నీ చీకటి రాజ్యాలు అయితే భారత రాజ్యాంగం సర్వసత్తాక గణతంత్ర సామ్యవాద సోషలిస్టు భావాలను సంతరించుకుందన్నారు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి అట్టడుగు వర్గాల హక్కులను కాలరాస్తుందన్నారు. ప్రశ్నిస్తే నేరంగా భావిస్తున్న రోజులని ప్రశ్నించిన మేధావులైన దబోల్కర్ ఫన్సారే కల్బుర్గి గౌరీ లంకేష్ ఇటీవల ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా మరణానికి కూడా బీజేపీ ప్రభుత్వం హత్యగావించిందన్నారు.మతాన్ని దేవుని రాజకీయాలతో మిలితం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా బిజెపి మతోన్మాద పార్టీపబ్బం గడుపుకుంటున్నాయని తద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని విమర్శించారు .దేశ సమైక్యత సమగ్రతల కోసం లౌకిక విలువల కోసం నేటి యువతరం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం ఫెడరలిజం సామాజిక న్యాయం లౌకికత్వం నాలుగు మూల స్తంభాలను కాపాడుకోవాలన్నారు ప్రస్తుత దేశానికి మతోన్మాద గండం పొంచి ఉందని రాజ్యసభ స్థానాలలో రిజర్వేషన్ల తో పాటు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తద్వారా సామాజిక న్యాయానికి బాట వేయాలని కోరారు. అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఔన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందన్నారు ఎస్సి లకు చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు .ఎస్సి కార్పోరేషన్ ద్వారా ఉపాధి చూపాలన్నారు దళిత అసైన్డ్ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మద్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి జిల్లా ఆఫీసు బేరర్స్ బొడ్డుపల్లి వెంకటరమణ, నందిగామ సైదులు దేవరకొండ యాదగిరి,టేకుల సుధాకర్ జిల్లా నాయకులు దుర్గారావు రమణ తదితరులు పాల్గొన్నారు.

# మరకత కార్యసిద్ధి పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న చిన జీయర్ స్వామి



చేవెళ్ల...నవంబర్ 08(వాయిస్ టుడే):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి పదవ వార్డు సింగపురంలో నూతనంగా నిర్మించిన మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి వారి శిఖరాధ్వజ విగ్రహ నాభిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి పాల్గొన్నారు. ఉదయం వేద పారాయణం గోపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఆవాహిత దేవత పూజలు, అదివాసాంగ హెూమాలు ఆవాహిత దేవత హెూమాలు, మూల మంత్ర అనుష్టానములు చతుర్వేద పారాయణములు ఘనంగా జరిగాయి. 10 గంటలకు సామూహికంగా అజరిత సహస్రనామ కుంకుమార్చన మహా మంగళహారతి జరిగాయి. అనంతరం బొడ్డు పద్మమ్మ పాపిరెడ్డి దంపతులచే అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం నాలుగు గంటలకు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి జై ప్రవచనం జరిగింది. పరమహంస పరివ్రాజకులు త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆగమనం విష్ణు సహస్రనామ పారాయణం స్వామివారి ఆశీరానుగ్రహ భాషను జరిగాయి. సాయంత్రం 6 గంటలకు ఆ వాహిత దేవత ప్రదోషకాల పూజలు స్వామివారికి ధ్యాన దివాసములు చతుర్వేద స్వస్తి రాజోపచార పూజలు జరిగాయి.. కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రాథోడ్, మాజీ జెడ్పిటిసి కళావతి, మాజీ సర్పంచులు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విట్టలయ్య, లచ్చయ్య, ఎల్ మాణిక్య రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.



# మన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా వాకిటి శ్రీనివాస్ ముదిరాజ్

మఖ్తల్ నవంబర్ 8 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్రంలో ముదిరాజ్ ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే శరణ్యమని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ అన్నారులి. ఈ మేరకు గురువారం స్థానిక హైదర్ గూడలోని లోని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో నారాయణపేట జిల్లా మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షునిగా మక్తల్ కు చెందిన వాకిటి శ్రీనివాస్ ముదిరాజు(కారంపొడి శ్రీను) ను జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజులులి నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాజకీయాల కతీతంగా కృషి చేస్తున్న మన ముదిరాజ్ మహాసభ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమిటీలను వేయడంతో పాటు ప్రణాళిక బద్ధంగా ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లాలో ముదిరాజుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా నూతనంగా నియమింపబడ్డ వాకిటి శ్రీనివాస్ కృషీ చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్ ముదిరాజ్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగు రిషి కుమార్ ముదిరాజ్ ముదిరాజ్ , జక్కం కార్తీక్ ముదిరాజ్, వరప్రసాద్ ముదిరాజ్ , చిట్టెం ప్రణీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా నియమింపబడ్డ వాకిటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించిన మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. .

# భిక్షాటన చేస్తూన్న వ్యక్తి మృతి



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ఓల్డ్ బస్టాండ్ ప్రాథమిక పాఠశాల మైదానంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఈ సంఘటన యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాథమిక పాఠశాల గ్రౌండ్ లో గుర్తు తెలియని వ్యక్తి (50) ఆరోగ్యంతో చనిపోయాడు.మృతుడు దేవాలయ పరిసర ప్రాంతాలలో భిక్షాటన చేస్తూ జీవిస్తుండేవాడని,మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.




# అనంతరావుపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమం

వాయిస్ టుడే నవంబర్ 8( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరామ్ రమేష్,%చీూఖ×% జిల్లా కార్యదర్శి కొప్పు రవి,దాసరి రాజు ఆధ్వర్యంలో ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, జన్మదిన సందర్భంగా మన గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ కార్యదర్శి కి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను గ్రామ పంచాయితీకీ ఇవ్వడం జరిగింది. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరం రమేష్ . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దావు కిషన్. నాయకులు మకిడి ప్రభాకర్. ఎన్ ఎస్ ఐ యు నాయకులు కొప్పు రవి దాసరి రాజు. బైరం కరుణాకర,ఎస్పీ, కృష్ణ. గొల్ల ఎల్లయ్య. గ్రామ కార్యదర్శి.గ్రామ అంగన్వాడీ టీచర్,గ్రామ సిబ్బంది నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కొత్త ఓటర్ల నమోదు... ఓటర్స్ బదిలీ, తప్పుల సవరణకు అవకాశం

## మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

## తహశీల్దార్ సునీత ఎలిజబెత్



ముదిగొండ మండలం నవంబర్ 8 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మీ దగ్గరలోని పాఠశాలలో రెండు రోజుల పాటు స్పెషల్ డ్రైవ్....దేశ వ్యాప్తంగా ఓటు నమోదు అవకాశం కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిందని మండల తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటర్లుగా అర్హులని...ఈనెల 9వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఆయా గ్రామాలు, పట్టణాలల్లో నిర్దేశిత పోలింగ్ బూత్ ల వద్ద బూత్ లెవల్ అధికారుల వద్ద మీ పేరు నమోదు చేయడం, తప్పులు సవరణ, ఇతర నియోజకవర్గం నుండి ఓటరు బదిలీ చేయడం కోసం సంప్రదించాలన్నారు.అలాగే ప్రతి బూత్ నందు ఎలక్షన్ స్పెషల్ డ్రైవ్ ఉంటుంది...కావున కొత్త ఓటర్ల నమోదు... ఓటర్ల పేరు తప్పుగా ఉంటే సవరణ చేయడానికి ఆయా అప్లికేషన్ నింపి ఇచ్చి రసీదు పొందాలన్నారు..ప్రతి ఒక్కరి ఓటు నమోదు మీ బాధ్యత... ఓటు ప్రజాస్వామ్యంలో తొలి మెట్టు అని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మీ తొలి ఓటు వేయొచ్చని... యువతి, యువకులు, ట్రాన్స్ జండర్స్ తప్పకుండా ఓటు కలిగి ఉండండం మంచిదన్నారు.